


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


హర్షిత్ రాణా ఔట్




సంపుటి : 14 సంచిక :74 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 14-03-2026 పేజీలు :12 వెల :03/-


# మాజీ డీజీపీ హెచ్‌జే దొర మృతిపై కేసీఆర్ సంతాపం

పోలీస్ శాఖలో విశేష సేవలు అందించిన దొర

శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర

కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన కేసీఆర్




ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ హెచ్‌జే దొర మరణంపై తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. పోలీస్ శాఖలో పలు కీలక హోదాల్లో పనిచేసి వినూత్న సంస్కరణలను ప్రవేశపెట్టిన ఉన్నతాధికారిగా ఆయన గుర్తింపు పొందారని కేసీఆర్ పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో హెచ్‌జే దొర చేసిన సేవలు ప్రశంసనీయమని కేసీఆర్ తెలిపారు. ఆయన మరణం పోలీస్ శాఖకు తీరని లోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దొర కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కొంతకాలంగా కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న హెచ్‌జే దొర హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయనకు తరచుగా డయాలసిస్ జరుగుతుండేది. శుక్రవారం ఉదయం తీవ్ర అస్వస్థతకు గురికావడంతో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. 1965 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన హెచ్‌జే దొర ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అడిషనల్ డీజీపీగా సేవలందించి అనంతరం డీజీపీగా బాధ్యతలు నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఆయన పోలీస్ సేవల్లో విశేష గుర్తింపు పొందారు. 1993లో పీపుల్స్ వార్ గ్రూప్ లక్ష్యంగా చేసుకున్న కీలక పోలీసు అధికారుల జాబితాలో ఆయన పేరు కూడా ఉండటం ఆయన సేవల ప్రాముఖ్యతను తెలియజేస్తుంది.

# పశ్చిమాసియా ఉద్రిక్తతలపై మోదీ ఆందోళన

ఇరాన్ అధ్యక్షుడితో ఫోన్‌లో చర్చ

భారతీయుల భద్రతే ప్రథమ ప్రాధాన్యత

ఎల్పీజీ కొరతపై వదంతులను ఖండించిన ప్రధాని



పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్త పరిస్థితులపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో ఫోన్‌లో మాట్లాడిన మోదీ, ప్రాంతీయ భద్రత మరియు శాంతి స్థాపనపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ విషయాన్ని ప్రధాని సామాజిక మాధ్యమం ద్వారా వెల్లడించారు. పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, పౌరుల ప్రాణనష్టం, మౌలిక సదుపాయాల విధ్వంసం వంటి అంశాలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పశ్చిమాసియాలో నివసిస్తున్న భారతీయుల భద్రత, క్షేమమే భారత ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని ప్రధాని స్పష్టం చేశారు. సరకు రవాణా, ఇంధన సరఫరా వంటి అంశాలు ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగాలని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి వంటి కీలక సముద్ర మార్గాల ద్వారా రవాణా నిరంతరాయంగా సాగాల్సిన అవసరం ఉందని తెలిపారు. హింసకు ముగింపు పలికి చర్చలు, దౌత్య మార్గాల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని ప్రధాని సూచించారు. పశ్చిమాసియా దేశాల్లో దాదాపు కోటి మంది భారతీయులు నివసిస్తున్నారు. వీరిలో ఇరాన్‌లో సుమారు తొమ్మిది వేల మంది, ఇజ్రాయెల్‌లో నలభై వేల మందికి పైగా భారతీయులు ఉన్నారు.

# 16 నుంచి ఒంటిపూట బడులు



**అమరావతి బ్యూరో :** రాష్ట్రంలో పాఠశాలలకు ఈ నెల 16వ తేది నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి విజయరామరాజు శుక్రవారం విడుదల చేశారు. అన్ని యాజమాన్యాల పాఠశాలలు ఉదయం 7.45 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పాఠశాలలు నిర్వహించాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం కొనసాగుతుందని పేర్కొన్నారు. పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా విద్యార్థుల రక్షణ కోసం ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

# ఆర్టీసీ సమ్మె నోటీసులు




తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులు యాజమాన్యానికి సమ్మె నోటీసులు ఇచ్చారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం సహా పలు డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఈ నోటీసులు సమర్పించారు. తమ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోతే సమ్మెకు దిగుతామని ఉద్యోగులు హెచ్చరించారు. ఆర్టీసీ ఎండీ అందుబాటులో లేకపోవడంతో ఆయన కార్యాలయ పేషీలోనే సమ్మె నోటీసులను జేఏసీ నేతలు సమర్పించారు. అదేవిధంగా లేబర్ కమిషనర్ కార్యాలయంలో కూడా నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. సమ్మె తేదీపై 14 రోజుల తర్వాత నిర్ణయం తీసుకుంటామని ఆర్టీసీ జేఏసీ నాయకులు వెల్లడించారు.

# ఎల్ఐసికి భారీ నష్టం




అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు సంయుక్తంగా ఇరాన్‌పై సాగిస్తోన్న మారణకాండ భారత స్టాక్ మార్కెట్లను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఈ ప్రభావం దిగ్గజ బీమా సంస్థ ఎల్ఐసికి గొడ్డలిపెట్టులా మారింది. ఆ సంస్థ పెట్టుబడులు వేల కోట్లలో ఆవిరైపోతున్నాయి. కేవలం పది రోజుల్లోనే ఎల్ఐసి తన స్టాక్ పోర్ట్‌ఫోలియోలో రూ.70,105 కోట్ల సంపదను కోల్పోయింది. ఫిబ్రవరి 27న రూ.14.88 లక్షల కోట్లుగా ఉన్న ఉన్న ఎల్ఐసి పెట్టుబడుల విలువ.. మార్చి 9 నాటికి 4.7 శాతం తగ్గి రూ.14.17 లక్షల కోట్లకు పరిమితమయ్యింది. ముఖ్యంగా బ్యాంకింగ్ రంగానికి చెందిన ఎస్‌బిఐ, ఐసిఐసిఐ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుల షేర్లు పతనం కావడంతో ఎల్ఐసికి సుమారు రూ.15,293 కోట్ల నష్టం వాటిల్లింది. అదే విధంగా ప్రముఖ నిర్మాణ సంస్థ లార్సెన్ అండ్ టర్బో షేర్ల పతనం వల్ల మరో రూ.7,609 కోట్ల సంపద ఆవిరయ్యింది.

# పార్లమెంటులో అనూహ్య ఘటన



**న్యూఢిల్లీ :** పార్లమెంట్ బడ్జెట్ సెషన్‌లో శుక్రవారం అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) జ్ఞానేష్ కుమార్‌ను తొలగించాలంటూ ప్రతిపక్షాల కూటమి 'ఇండియా బ్లాక్' పార్లమెంటులో నోటీసు సమర్పించింది. సిఇసిని తొలగించాలంటూ పార్లమెంటులో నోటీసు సమర్పించడం ఇదే మొదటిసారి. 130మంది లోక్‌సభ ఎంపిలు, 63మంది రాజ్యసభ ఎంపిలు ఈ నోటీసుపై సంతకం చేశారు. ఇండియా బ్లాక్‌లో ఆప్ లేనప్పటికీ .. ఈ బిల్లుపై ఆ పార్టీ ఎంపిలు సైతం సంతకం చేశారు. స్వతంత్ర ఎంపిలు కూడా సంతకాలు చేసినట్లు తెలుస్తోంది. ఈ నోటీసులో సిఇసిపై ఏడు అభియోగాలు పేర్కొన్నారు. 'విధుల్లో పక్షపాత మరియు వివక్షతతో కూడిన ప్రవర్తన', 'ఎన్నికల్లో మోసంపై దర్యాప్తును ఉద్దేశ్యపూర్వకంగా అడ్డుకోవడం', 'సామూహికంగా ఓటు హక్కును కోల్పోవడం' వంటివి నమోదు చేశారు.

# రాహుల్ గాంధీకి హరీశ్‌రావు లేఖ



కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీకి బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్‌రావు లేఖ రాశారు. పార్టీ ఫిరాయింపుల అంశంపై కాంగ్రెస్ పార్టీ వైఖరిని తీవ్రంగా విమర్శిస్తూ ఈ లేఖను పంపించారు. దేశవ్యాప్తంగా రాజ్యాంగ విలువల గురించి మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకత్వం, తెలంగాణలో మాత్రం భిన్నంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతామని హామీ ఇచ్చిందని హరీశ్‌రావు గుర్తు చేశారు. రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా రాజ్యాంగాన్ని చేతబట్టి నీతిసూత్రాలు చెబుతున్నారని పేర్కొన్నారు. కానీ తెలంగాణలో మాత్రం రాజ్యాంగాన్ని ఉల్లంఘించే చర్యలు జరుగుతున్నాయని ఆయన విమర్శించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు.

# ఢిల్లీ హైకోర్టు పై స్టే విధించిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ :** ప్రశ్నల కోసం నగదు స్కామ్‌లో టిఎంసి ఎంపి మహువా మొయిత్రాను విచారించడానికి సిబిఐకి అనుమతిస్తూ ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు శుక్రవారం స్టే విధించింది. హైకోర్టు ఉత్తర్వులను సవాలు చేసూత లోక్‌పాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోమాల్యబాగ్చిలతో కూడిన ధర్మాసనం మొయిత్రా, సిబిఐ, బిజెపి ఎంపి, ఫిర్యాదుదారు నిషికాంత్‌దూబేలకు నోటీసులు జారీ చేసింది. గతేడాది డిసెంబర్ 19న ప్రశ్నల కోసం నగదు పుచ్చుకోవడం (క్యాష్ ఫర్ క్వయిరీ ) స్కామ్‌లో మొయిత్రాపై చార్జిషీట్ దాఖలు చేయడానికి సిబిఐకి అనుమతి మంజూరు చేస్తూ లోక్‌పాల్ ఇచ్చిన ఉత్తర్వులను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించిన సంగతి తెలిసిందే.

## సమస్యల పరిష్కారానికే 'కరెంటోళ్ల జనబాట'



**మహానంది, పల్లె వెలుగు**

విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకే కరెంటోళ్ల జనబాట కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో 'కరెంటోళ్ల జనబాట'కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ శాఖ ఏఈ మాట్లాడుతూ...విద్యుత్ సరఫరా లోపాలు, సాంకేతిక సమస్యలు, ప్రజల ఫిర్యాదులను గుర్తించి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రజలకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న చిన్నచిన్న సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించాలని విద్యుత్ శాఖ సిబ్బందిని ఆయన ఆదేశించారు.ం

## కర్నూలులో ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కర్నూలు జిల్లా భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో, జిల్లా కుమ్మర సంక్షేమ సంఘం సహకారంతో తొలి తెలుగు మహిళా కవయిత్రి ఆతుకూరి మొల్ల జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నగరంలోని శరీన్ నగర్‌లో ఉన్న శాలివాహన నిర్మాణ కళ్యాణ మండప ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరిగింది. మొల్ల సేవలు చిరస్మరణీయం ఈ సందర్భంగా మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం జిల్లా వాదీజ మోర్చ అధ్యక్షులు ఉల్పాల లక్ష్మణ్ నాయుడు గారు మాట్లాడుతూ మాట్లాడారు. తెలుగు సాహితీ వనంలో మొల్ల రామాయణం ద్వారా తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న మొల్ల, మహిళా లోకానికే గర్వకారణమని కొనియాడారు. ఆమె పట్టుదల మరియు సాహిత్య కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు ఈ వేడుకలో పలువురు ముఖ్య నాయకులు పాల్గొని మొల్ల చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు: బంగారప్ప: ఓబీసీ మోర్చా జోనల్ ఇంచార్జి. అశోక్: జిల్లా ఇంచార్జి. నాగన్న: జిల్లా శాలివాహన సంఘం అధ్యక్షులు.. వీరితో పాటు జిల్లా ఓబీసీ మోర్చా కార్యకర్తలు, జిల్లా కుమ్మరి సంఘం నాయకులు, సభ్యులు మరియు శాలివాహన కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కవయిత్రి మొల్ల జయంతిని అధికారికంగా, ఉత్సాహంగా జరుపుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## అంతర్ కళాశాల క్రీడా పోటీలు ప్రారంభం



**తాడేపల్లిగూడెం**

యువత ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవడానికి క్రీడలు ఎంతో అవసరమని ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్‌పర్సన్ ఎ.రవి నాయుడు పేర్కొన్నారు. 12వ అంతర్ కళాశాల క్రీడలు డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో శుక్రవారం ఉదయం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా మహోత్సవానికి ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ(సాప్) చైర్‌పర్సన్ ఎ.రవినాయుడు ముఖ్య అతిథిగా హాజరై క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవడానికి క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. క్రీడలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, జట్టు భావనను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించడానికి అనేక కార్యక్రమాలు చేపడుతోందని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని సూచించారు.

# బ్లాక్ మార్కెట్ పై నిఘా పెంచండి -సన్నల సాయిరాం రెడ్డి

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

దేశంలో చమురు, గ్యాస్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని ఓవైపు కేంద్ర ప్రభుత్వం చెబుతున్నప్పటికీ పలు ప్రాంతాల్లో ఇంధన కొరత ప్రజలను వ్యాపారస్తులను ఆందోళన కలిగిస్తుంది. యుద్ధం కారణంగా నిలువలు సమృద్ధిగా ఉన్నప్పటికీ ఈ పరిస్థితిని ఆసరాగా తీసుకొని వాణిజ్య సిలిండర్లను రెట్టింపు దరకు విక్రయిస్తున్నారు. వీటివలన హోటల్, రెస్టారెంట్లు వ్యాపారం పూర్తిగా దెబ్బ తినడమే కాక మూసివేసే పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో పాటు ఇంటిలో వినియోగించే గ్యాస్ సిలిండర్లు కూడా బ్లాక్ లో విక్రయించే అవకాశం ఉందని అన్నారు. కృత్రిమ కొరత సృష్టించకుండా తాజాగా నిత్యవసర సరుకుల చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రయోగించింది.పౌరులకు అందుబాటు ధరల్లో నిత్యవసర సరుకులు లభించేలా చూడటం కొరతను నిర్వహించడం బ్లాక్ మార్కెట్ నిలువలను నియంత్రించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం 1955 లో నిత్యవసర సరుకులు చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు . ఆహార భద్రతను కాపాడేందుకు రిటైల్ ద్రవయోల్బణం అదుపులో ఉంచేందుకు ఈ చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ చట్టంలో సెక్షన్ 3 క్రింద నిత్యవసరాలు ఉత్పత్తి సరఫరా పంపిణీ నియంత్రించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంది మార్కెట్ స్థిరత్వాన్ని కాపాడే దిశగా నిలువలు పరిమితి పై ఆంక్షలు విధించారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని అక్రమార్కులు కృత్రిమ కొరత



సృష్టించి వాణిజ్య, ఎల్పిజి సిలిండర్లను బ్లాక్ లో విక్రయించకుండా తగిన చర్యలు తీసుకోవడం వల్ల సామాన్య ప్రజలకు ఈ భారం పడకుండా ఉంటుందని గౌరవ డిఆర్ఓ కి వినతి పత్రం ద్వారా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరసింహ, యువరాజ్ ,దేవా తదితరులు పాల్గొన్నారు.

# కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన నంద్యాల జిల్లా పోలీసులు







**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రముఖ కవయిత్రి మొల్ల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కవయిత్రి మొల్ల చిత్రపటానికి స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి పూలమాల వేసి పుష్పగుచ్చాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఆతుకూరి మొల్లమాంబ (కవయిత్రి మొల్ల) 16వ శతాబ్దంలో కడప జిల్లా గోపవరం గ్రామం నందు సామాన్య కుటుంబంలో జన్మించింది. మొదటి మహిళా కవయిత్రిగా స్వతంత్ర రచనలకు మార్గం వేసింది. కవయిత్రి మొల్ల తన అద్భుత ప్రతిభతో 'మొల్ల రామాయణాన్ని' అతి సులువైన పదాలతో అందరికీ అర్థమగురీతిలో తెలుగులో రాసి ముద్దులయ్యేలా చేసింది. ఆమె రాసిన రామాయణం 'మొల్ల రామాయణం'గా ఎంతో ప్రసిద్ధి చెందింది. రామాయణాన్ని తెలుగులో రాసిన తొలి కవయిత్రిగా కూడా ఆమె ఎంతో పేరు ప్రఖ్యాతలు గాంచింది. ఎటువంటి రాజపోషణ లేకుండా, కేవలం భక్తితో ఆమె చేసిన సాహిత్య కృషి నేటి తరానికి, ముఖ్యంగా మహిళా సాధికారతకు గొప్ప స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి తో పాటు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మంజునాథ్, బాబు, ఆర్ ఎస్ ఐ లు ఉమామహేశ్వర్ రెడ్డి ,హర్షవర్ధన్ రెడ్డి ,శ్రీనివాసులు జిల్లా పోలీస్ పరిపాలన విభాగం అధికారులు కృష్ణారెడ్డి,ఖాదర్ వలీ,మరియు సిబ్బంది. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# 650 ఏళ్ల క్రితమే మహిళా చైతన్యాన్ని చాటిన మొల్లమాంబ: జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

సంస్కృత రామాయణాన్ని సామాన్యులకు సైతం అర్థమయ్యేలా సరళమైన తెలుగులోకి అనువదించిన తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ అని కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ కొనియాడారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఆతుకూరి మొల్లమాంబ జయంతి' వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మొల్లమాంబ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అక్షరాస్యతతోనే మహిళా సాధికారతదసభను ఉద్దేశించి జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. 1414వ సంవత్సరంలోనే జన్మించిన మొల్లమాంబ, ఆ కాలంలోనే అత్యంత కఠినమైన సంస్కృత భాషను అభ్యసించి రామాయణాన్ని రచించడం అద్భుతమన్నారు. "650 ఏళ్ల క్రితమే ఒక మహిళ అంతటి ప్రతిభను చాటారు. కానీ, నేటికీ మన జిల్లాలో మహిళా అక్షరాస్యత రేటు 35% - 36% మధ్యే ఉండటం విచారకరం" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక విద్యలో బాలికల సంఖ్య





ఆశాజనకంగా ఉన్నప్పటికీ, పదో తరగతి మరియు పై చదువులకు వచ్చేసరికి వారి శాతం తగ్గిపోతోందని, ఈ పరిస్థితిలో మార్పు రావాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం అవసరం మొల్లమాంబ ప్రతిభ వెనుక ఆమె తల్లిదండ్రులు ఇచ్చిన స్వేచ్ఛ, మద్దతు ఉన్నాయని జేసీ పేర్కొన్నారు. నేటి తల్లిదండ్రులు కూడా తమ ఆడపిల్లలను చదివించి, వారికి అండగా నిలిస్తే భవిష్యత్తులో వారు గొప్ప స్థాయికి చేరుకుంటారని హితవు పలికారు. మొల్లమాంబ కేవలం భక్తి కవయిత్రి మాత్రమే కాదని, ఆనాటి సామాజిక అంశాలపై కూడా స్పందించిన మేధావి అని కొనియాడారు. విగ్రహ ఏర్పాటుపై సానుకూల స్పందన నగరంలో మొల్లమాంబ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని పలువురు సంఘ నాయకులు కోరగా, ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సానుకూల నిర్ణయం తీసుకుంటామని జేసీ హామీ ఇచ్చారు. పాల్గొన్న ప్రముఖులు: ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి ప్రసూన, బీసీ కార్పొరేషన్ ఈడీ జాకీర్ హుస్సేన్, ఉప్పరి కార్పొరేషన్ డైరెక్టర్ రామ గిడ్డయ్య, కుమ్మర/శాలివాహన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పుల్లయ్య, అధ్యక్షులు నాగన్న, ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి వెంకటేశ్వర్లు మరియు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో కేంద్ర బృందం పరిశీలన

**-గుంటూరు జిల్లా ప్రతినిధి :**

గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై కేంద్ర బృందం శుక్రవారం పరిశీలన చేసింది. ఢిల్లీలోని డిఒపిటి డైరక్టర్ రూపాల్ ప్రకాష్, కేంద్ర పెట్రోలియం సహజవాయువుల శాఖ జాయింట్ డైరక్టర్ రాజ్‌కుమార్, ఢిల్లీలోని ఎన్ఐసి ఆస్పత్రి డైరక్టర్ రవీంద్రకుమార్, నేషనల్ ఇన్‌ఫర్మరేషన్ సెంటర్ సీనియర్ డైరక్టర్ సయ్యద్ ఉస్మాన్, డిప్యూటీ డైరక్టర్ జనరల్ ఎస్‌సిహెచ్ సుబ్బారావు తదితర బృందం గుంటూరు ప్రభుత్వాస్పత్రిలోని ఒపి విభాగం, ఇన్‌పేషెంట్ విభాగాలు, మందుల కౌంటర్లు, ల్యాబ్‌లు, పరిశుభ్రతను పరిశీలించింది. రోగులకు అందుతున్న వైద్య సేవలకు సంబంధించి ఉన్న లోపాలను సరిదిద్దేందుకు వీలుగా ఈ బృందం రాష్ట్రంలోని గుంటూరు, విజయవాడ, తెనాలి జనరల్ ఆస్పత్రులను పరిశీలన చేస్తున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. శనివారం విజయవాడ, తెనాలి ఆస్పత్రులను ఈ బృందం సందర్శించనుంది. వైద్య సేవలు మెరుగ్గా ఉన్న ఆస్పత్రికి ప్రధానమంత్రి సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపిక చేస్తారని అధికారులు తెలిపారు.



# ఏపీ ఎస్ఎస్ డి సి ఏల్ గోడౌన్ ను సందర్శించిన మన్నె సుబ్బారెడ్డి

పల్లె వెలుగు -డోన్

గన్నవరంలో నూతనంగా నిర్మించిన ఏపీ సీడ్స్ ట్రైనింగ్ సెంటర్ భవనం త్వరలోనే ప్రారంభానికి సిద్ధం కానుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి వెల్లడించారు. శుక్రవారం గన్నవరంలోని ఏపీ సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న "సీడ్స్ స్టాక్ గోడౌన్"ను స్వయంగా తనిఖీ చేశారు. గోడౌన్‌లో నిల్వ ఉన్న విత్తనాల నాణ్యతను, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించిన ఆయన, రానున్న సీజన్‌కు సంబంధించి రైతులకు అవసరమైన విత్తన సరఫరాపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.గోడౌన్లలో నిల్వ ఉన్న విత్తన సంచుల





భద్రత, నిల్వ సామర్థ్యంపై అధికారులకు కీలక సూచనలు చేశారు. నూతనంగా నిర్మించిన ట్రైనింగ్ సెంటర్ భవనాన్ని సందర్శించి, పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే విత్తన శుద్ధి, నాణ్యత ప్రమాణాలపై రైతులకు, సిబ్బందికి మరింత మెరుగైన శిక్షణ లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. విత్తనాల పంపిణీలో ఎక్కడా జాప్యం జరగకుండా చూడాలని, రైతులకు మేలైన విత్తనాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ ఉన్నతాధికారులు, సిబ్బంది మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# రంజాన్ తోఫా అందించిన నారాయణ పాండే స్కూల్

-రంజాన్ సందర్భంగా 250 మంది పేదలకు సహాయం

పల్లెవెలుగు నంద్యాల మార్చి 14

ఎన్జీవో ఎస్ కాలనీ నారాయణ పాండే హై స్కూల్లో ఘనంగా ఈద్ కిట్ల పంపిణీ..నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీలో ని నారాయణ పాండే హై స్కూల్ అధ్యక్షులు వి ఖాజా హుస్సేన్ మరియు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ యాకూబ్ పాఠశాల కరస్పాండెంట్ ఇషాక్ వలి ఆధ్వర్యంలో ఈద్ కిట్ ల పంపిణీ జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఈఇమామ్ వఖాతిబ్ హాఫీజ్ షేక్ హిదాయతుల్లా సాహెబ్ మరియు మౌలానా బషీర్ అహ్మ ద్ పాల్గొనడం జరిగింది కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ యాకూబు మాట్లాడుతూ రంజాన్ పండగని పురస్కరించుకొని ఆదాయం రెండున్నర పర్సెంట్ జకాత్ రూపంలో తీసి నటువంటి నిధి ద్వారా ఈద్ కిట్లను పంపిణీ చేయడం జరిగింది పండగని సుఖసంతోషాలతో ఆనందదాయంగా జరుపుకోవాలని అల్లా ఆదేశాల మేరకు మా నారాయణ పాఠశాలలో గత నాలుగు సంవత్సరాలు నుండి దాదాపుగా 250 మంది పేదలు వితంతువులకు ఈ కిట్ల పంపిణీ చేయడం జరిగింది . ఈ కిట్ల ఉద్దేశం అల్లా ఆదేశాల మేరకు నిరుపేదలు కూడా పండుగ సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఇవ్వడం జరిగింది ఇందులో





దాదాపుగా 13 రకాల వస్తువులను కిట్ రూపంలో ఇవ్వడం జరిగింది ముఖ్యఅతిథి అయినటువంటి ఈఇమామ్ వఖాతిబ్ హాఫీజ్ షేక్ హిదాయతుల్లా సాహెబ్ మాట్లాడుతూ ఈ యొక్క పాఠశాలలో ఈద్ కిట్ల పంపిణీ గత నాలుగు సంవత్సరాలుగా డాక్టర్ యాకూబ్ మరియు ఇషాక్ వలి వీరిద్దరి ఆధ్వర్యంలో పాఠశాలలో దాదాపుగా 500 కిట్లను పంపిణీ చేయడం జరిగింది అని వీరు చేసినటువంటి యొక్క గొప్ప కార్యానికి ఆ అల్లా యొక్క దువా దీవెనలు ఎల్లప్పుడూ వీరితో ఉండాలని విరు మరెన్నో మంచి కార్యక్రమాలు చేపట్టాలని చెప్పడం జరిగింది మౌలానా బషీర్ అహ్మద్ మాట్లాడుతూ యొక్క రంజాన్ నెల చాలా పవిత్రమైనదని ఈ నెలలో చాలామంది దానధర్మాలు చేసి అల్లా యొక్క కృపకు పాత్రులు అవుతారని ఈ నెలలో ప్రతి ముస్లిం కూడా ఉపవాసాలు నమాజ్ చేసి ఖురాన్ పటించడం జరుగుతుందని అదేవిధంగా జకాతు ఇవ్వడం ద్వారా పేద ప్రజలకు వాళ్లు కూడా సుఖ సంతోషాలతో పండగ జరుపుకుంటారని చెప్పడం జరిగింది పాఠశాల యాజమాన్యం కేవలం ధార్మికంగా ఆధ్యాత్మికంగా కాకుండా విద్యాపరంగా కూడా పాఠశాలలో ఉన్నతమైన విద్యని పిల్లలకు అందిస్తున్నారని ఎవరైనా పేద విద్యార్థులు ఉంటే వారికి ఫీజులో రాయితీ కూడా ఇవ్వడం జరుగుతుందని వివరించారు ఈ కార్యక్రమంలో తాహేరా సుల్తానా హెయిర్ సుల్తాన్ ఎడ్యుకేషనల్ సొసైటీ మెంబర్ వి యూసుఫ్ సాయి వాణి పాఠశాల కరస్పాండెంట్ హుస్సేన్ బాషా మరియు నారాయణ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# కవయిత్రి మొల్లమాంబ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు. జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

కవయిత్రి మొల్లమాంబ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకుని స్ఫూర్తి పొందాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కవయిత్రి మొల్ల జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారి జగ్గయ్య వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ మాట్లాడుతూ రామాయణాన్ని అతి సులువైన పదాలతో తెలుగులో రాసి తన సరళమైన పదజాలాన్ని అందరూ మెచ్చేలా రచించిన కవయిత్రి మొల్ల అని కొనియాడారు. ఆమె






రాసిన రామాయణం 'మొల్ల రామాయణం'గా ఎంతో ప్రసిద్ధి చెందిందన్నారు. రామాయణాన్ని తెలుగులో రాసిన తొలి కవయిత్రిగా కూడా ఆమె ఎంతో పేరు ప్రఖ్యాతలు గాంచిందన్నారు. అందుకే ప్రభుత్వం ఇప్పుడు మొల్ల జయంతిని రాష్ట్ర ఉత్సవంగా నిర్వహించేలా అధికారిక ఉత్తర్వులు విడుదల చేయడం జరిగిందన్నారు. మొల్ల అసలు పేరు ఆతుకూరి మొల్లమాంబ. ఆమె 16వ శతాబ్దపు తెలుగు కవయిత్రి. తెలుగులో తాను రాసిన రామాయణం మొల్ల రామాయణంగా ప్రసిద్ధి చెందింది. ఈమె కుమ్మరి కుటుంబంలో జన్మించింది. మొల్ల శ్రీ కృష్ణదేవరాయల సమయంలోనిదని కూడా ప్రసిద్ధి. ఇక మొల్ల రచనలను చదివినవారు మొల్ల రచనా శైలి చాలా సరళమైందని, రమణీయంగా ఉంటాయన్నారు. మొల్ల రామాయణం మొత్తం ఆరు కాండాలలో 871 పద్యాలతో కూడుకుందని, ఈ కావ్యాన్ని మొల్ల కేవలం ఐదు రోజులలో వ్రాయడం జరిగిందన్నారు. మొల్ల రచన ఆనాటి పద్ధతికి విరుద్ధంగా వాడుక భాషకు దగ్గరగా ఉండేదన్నారు.

# నారాయణ పాఠశాలలో విద్యార్థుల మేధో మధనం

ఘనంగా 'స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్'.. చిన్నారుల ప్రదర్శనలకు తల్లిదండ్రులు ముగ్ధులు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

స్థానిక ఏ.క్యాంప్ నారాయణ (సి.బి) పాఠశాల వేదికగా రెండు రోజుల పాటు నిర్వహించిన 'స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్' (విద్యార్థుల నేతృత్వంలోని సమావేశాలు) శుక్రవారం ముగిశాయి. మార్చి 12, 13 తేదీల్లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రీ-ప్రైమరీ విద్యార్థులు తమలోని అద్భుత సృజనాత్మకతను, విజ్ఞానాన్ని ప్రదర్శించి అతిథులను అబ్బురపరిచారు.
ఆత్మవిశ్వాసమే పునాది: ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల క్లస్టర్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే ఈ కాన్ఫరెన్స్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా,



సమాజం పట్ల అవగాహన పెంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. భవిష్యత్తులో వేదికలపై భయం లేకుండా ప్రసంగించేందుకు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమక్షంలో జరిగే ఇలాంటి చర్చలు ఎంతో దోహదపడతాయని, తద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం రెట్టింపు అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.
సృజనాత్మకతకు అద్దం పట్టిన ప్రదర్శనలు: చిన్నారులు తమకు నచ్చిన అంశాలను ఎంచుకుని, వాటిని ఎంతో వినూత్నంగా, ఆకర్షణీయమైన రీతిలో వివరించారు. ఈ ప్రదర్శనలు చూసి అతిథులు, తల్లిదండ్రులు ఆశ్చర్యపోయారు. కిడ్స్ కోఆర్డినేటర్ బైబా మేడమ్, వైస్ ప్రిన్సిపల్ సోబియా మేడమ్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థుల నైపుణ్యాలను కొనియాడారు. నేటి పోటీ ప్రపంచంలో పిల్లలు విశ్లేషణాత్మకంగా ఆలోచించేలా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పాఠశాల యాజమాన్యం స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బధిర బాలికలకు కుట్టు మిషన్లు అంద చేసిన నంద్యాల ఐఎంఏ మహిళా విభాగం

దివ్యాంగ బాలికలు వృత్తి నైపుణ్య శిక్షణతో పాటు ఉన్నత చదువులు కొనసాగించాలి డాక్టర్ మాధవి, డాక్టర్ నర్మద. నంద్యాల మహిళా వైద్యుల సామాజిక సేవలు ప్రశంసనీయం డాక్టర్ రవి కృష్ణ.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

అంతర్జాతీయ మహిళా వారోత్సవాలలో భాగంగా నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అయ్యలూరు మెట్ట వద్ద ఉన్న నవజీవన్ బధిరుల పాఠశాల బాలికలకు కుట్టు నైపుణ్య శిక్షణ కోసం రెండు కుట్టు మిషన్లు విరాళంగా అందజేశారు. నంద్యాల మహిళా వైద్య విభాగం గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ నర్మద, అధ్యక్షురాలు డాక్టర్ మాధవి ల సౌజన్యంతో ఈ కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు,ఐఎంఏ కేంద్ర కమిటీ సభ్యులు డాక్టర్ రవికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నంద్యాల మహిళా వైద్యులు ఆసుపత్రులలో వైద్య సేవలు అందించడంతోపాటు సామాజిక బాధ్యతలో భాగంగా విస్తృత సేవా కార్యక్రమాల నిర్వహణకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. డాక్టర్ మాధవి, డాక్టర్ నర్మద మాట్లాడుతూ దివ్యాంగ బాలికలు వృత్తి నైపుణ్య శిక్షణతో పాటు ఉన్నత చదువులు కొనసాగించడం అవసరం అన్నారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు అందించే సహకారం వినియోగించుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. వారి అభివృద్ధికి తమ సహకారం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ బధిరుల పాఠశాల బాల బాలికలు, పాఠశాల నిర్వాహకులు భాస్కర్,రాజశేఖర్, సిస్టర్ జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాష్ ..ప్లాష్ -అక్రిడిటేషన్ జీఓ 84 లో సవరణలు జరిగే అవకాశం

కేబుల్ చానళ్లను కేటగిరివారిగా విభజించే అవకాశం
చిన్న పత్రికలకు నిబందనలు సడలించే అవకాశం
ఫైబర్ నెట్ కట్ ఆప్ డేట్ సవరించే అవకాశం
కేబుల్ చానల్లకు, చిన్నపత్రికలకు మేలు జరిగే అవకాశం...

# మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి వినతి పత్రం అందజేసిన నంద్యాల జిల్లా రాయలసీమ టైలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల పట్టణంలోని రాయలసీమ టైలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం నాడు స్థానిక నంద్యాల క్యాంప్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకముగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో సుమారు 2,000 కు పైగా కుటుంబాలు ప్రత్యక్షంగా టైలరింగ్ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయిని . ఏడాది పొడవునా ఉండే పని కంటే, రంజాన్ మరియు ఉగాది వంటి పండుగల సమయంలోనే టైలర్లకు చేతినిండా పని దొరుకుతుందని . ఈ ఆదాయమే అనేక కుటుంబాలకు ఏడాది పొడవునా జీవనాధారం అని . రెండవ శనివారం లేదా ఇతర రోజుల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తే, మిషన్లు ఆగడం వల్ల పనులు సకాలంలో పూర్తికాక టైలర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు . కావున టైలర్ల జీవనోపాధిని పరిగణనలోకి తీసుకుని, విద్యుత్ శాఖ ద్వారా చేపట్టే నిర్వహణ పనులను వచ్చే వారానికి వాయిదా వేసేలా చర్యలు తీసుకోవాలని వారు మంత్రి ఫరూక్ ని వినతి పత్రంలో కోరారు . ఈ విన్నపంపై మంత్రి ఫరూక్ సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా రాయలసీమ టైలర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె. శేఖర్ (ప్రభు టైలర్స్), 11 వ వార్డ్ టీడీపీ ఇంచార్జి అఫ్జల్ బాషా , టౌన్ అధ్యక్షులు కె. మగ్దుల్ బాషా (వీనస్ టైలర్స్) మరియు గౌరవ సలహాదారుడు జమాల్ బాషా, అసోసియేషన్ సభ్యులు మహబూబ్ బాషా, సురేష్, రవి, ప్రసాద్, అబ్దుల్లా ఆనంద్ , అల్లా ప్రకాష్ తదితర ప్రతినిధులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లాలో పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



జిల్లాలో నిర్వహించనున్న పదో తరగతి వార్షిక పరీక్షలకు విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి జనార్ధన్ తెలిపారు. మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు జరిగే ఈ పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా 130 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసి, మొత్తం 25,035 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్, ఒక డిపార్ట్మెంటల్ అధికారి నియమించామని తెలిపారు. పరీక్షల నిర్వహణ పర్యవేక్షణకు 30 సిట్టింగ్ స్క్వాడ్లు, 6 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 12 రూట్ అధికారులు, అదనంగా మరో 12 అడిషనల్ రూట్ అధికారులను నియమించినట్లు చెప్పారు. పరీక్షలు పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని డిఈఓ జనార్ధన్ పేర్కొన్నారు.

# పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయనున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు

**ఆత్మవిశ్వాసం, సమయపాలనతో పరీక్షలను ఎదుర్కోవాలి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

మార్చి నెలలో నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్న జిల్లాలోని సుమారు 25,035 మంది విద్యార్థులకు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శుభాకాంక్షలు తెలిపారు. విద్య మనిషిని ఎక్కడైనా గౌరవనీయుడిగా నిలబెడుతుందని పేర్కొంటూ, పదవ తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు తొలి మెట్టు అని ఆమె అన్నారు. సమయపాలనకు ప్రాధాన్యత ఇవ్వాలి. పరీక్షల ముందు మరియు పరీక్షల మధ్య ఉన్న సమయాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని పాఠాలను పునశ్చరణ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమయపాలనతో చదువుకు ప్రణాళిక రూపొందించుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ఆత్మవిశ్వాసమే విజయానికి మూలం విద్యార్థులు తమపై నమ్మకం ఉంచుకుని ధైర్యంగా పరీక్షలను ఎదుర్కోవాలని కలెక్టర్ అన్నారు. చిన్న చిన్న సమస్యలు ఎదురైనా దిగులు పడకుండా పట్టుదలతో ముందుకు సాగితే విజయం సాధించగలరని సూచించారు. చక్కటి చేతిరాతతో సమాధానాలు రాయాలి పరీక్షల సమయంలో ప్రశ్నలను పూర్తిగా అర్థం చేసుకుని స్పష్టంగా, చక్కటి చేతిరాతతో సమాధానాలు రాయాలని ఆమె సూచించారు. ఇలా రాయడం ద్వారా మూల్యాంకనం చేసే వారికి సమాధానాలు సులభంగా అర్థమై మంచి మార్కులు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి పరీక్షల సమయంలో విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు పౌష్టికాహారం తీసుకోవడం, తగినంత నిద్ర తీసుకోవడం ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ఆరోగ్యంగా ఉంటే పరీక్షలను మరింత సమర్థవంతంగా రాయగలరని తెలిపారు. జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి జిల్లాలోని విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి తమ



తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు ఆనందాన్ని కలిగించడంతో పాటు నంద్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా ఆకాంక్షించారు. విద్యార్థులందరికీ విజయాన్ని కోరుతూ ఆమె శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజలకునాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

ఏఈ రామమోహన్



దొర్నిపాడు మార్చి 13 పల్లె వెలుగు న్యూస్

దొర్నిపాడుమండలంలోని అన్ని గ్రామాలప్రజలకు విద్యుత్ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యమని ఏఈ, రామమోహన్ అన్నారు శుక్రవారం మండలంలోని రామ చంద్రాపురం గ్రామంలో విద్యుత్ ఏ,ఈ, రామ మోహన్ ఆధ్వర్యంలో కరెంటోల్లకజన బాట కార్యక్రమాన్ని నిర్వహించారు ,ఈ సందర్భంగా గ్రామంలోని పాఠశాల, అంగన్వాడి కేంద్రాలు పరిశీలించి విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ గ్రామంలో 11 కెవి ఎల్ టి లైన్ ట్రాన్స్ ఫార్మను పరిశీలించి ఏమైనా సమస్యల ను అడిగి తెలుసుకునివెంటనే సరి చేయడం జరిగింది అన్నారు అదేవిధంగా ఎల్ టి లైన్ కు దగ్గర ఉన్న చెట్ల కొమ్మలను సిబ్బందిచే తొలగించడం జరిగిందన్నారు గ్రామాలలో ఏమైనా విద్యుత్ సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు, సూర్యగర్ పథం కింద సబ్సిడీపై సోలార్ ను అందించడం జరుగుతుందన్నారు ఈ సోలార్ వల్ల విద్యుత్ బిల్లు ఆద చేసుకోవచ్చున్నారు, విద్యుత్ వినియోగదారులు ప్రతినెల బిల్లు పేపర్ అందిన14 రోజులలో బిల్లు చెల్లిస్తే వినియోగదారునికి 50 రూపాయలు ఆదా అవుతుంది అన్నారు, ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్లు కుక్కలయ్య సూర్యుడు విద్యుత్ సిబ్బంది గోపాల్ రెడ్డి రవికుమార్, నాగయ్య ,నాగన్న సురేంద్ర ,మనోహర్, హరి, వంశీ శివ, చెన్నయ్య ,నజీర్, తదితరులు పాల్గొన్నారు.

# కోతుల బావి శ్రీ ఆంజనేయ స్వామివారిని దర్శించుకున్న కర్నూల్ పార్లమెంట్ సమన్వయ కర్త బుట్టా రేణుక

ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 13

ఎమ్మిగనూరు పట్టణంలోని సంత మార్కెట్ సమీపంలో ఉన్న పురాతన కోతుల బావి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని మాజీ పార్లమెంట్ సభ్యురాలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూల్ పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక , బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ, ఆంజనేయ స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో



ఉండాలని ఆకాంక్షించారు. పురాతన దేవాలయాల పరిరక్షణ మరియు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో



శ్రీ ఆంజనేయ స్వామి భక్తాదులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ,నాయకులు,కార్యకర్తలు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్ పై కమిషనర్ శేషన్న ఆకస్మిక తనిఖీలు

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

పట్టణంలో పరిశుభ్రత, తాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరిచే లక్ష్యంతో మున్సిపల్ కమిషనర్ బి శేషన్న శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని పలు ప్రాంతాలను సందర్శించి శానిటేషన్ పనులు, ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ, తాగునీటి సరఫరా పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా సులబ్ ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహిస్తున్న ప్రజా మరుగుదొడ్లను కమిషనర్ పరిశీలించారు. మరుగుదొడ్ల పరిశుభ్రత, నీటి సరఫరా, నిర్వహణ విధానాలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, పారిశుధ్య ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సఫాయి కార్మికులకు సూచించారు. అలాగే పట్టణంలోని పలు కాలనీల్లో మున్సిపల్ తాగునీటి సరఫరాను పరిశీలించారు. ప్రజలకు నిరంతరాయంగా మంచినీరు అందేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పైప్ లైన్ల పరిస్థితి, నీటి నిల్వలు, సరఫరా విధానాలపై కూడా సమాచారం తీసుకున్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సూచించారు. పట్టణ శానిటేషన్ పనులను కూడా పరిశీలించిన కమిషనర్ శేషన్న, రహదారులు, కాలువలు, చెత్త సేకరణ పనులను సిబ్బందితో సమీక్షించారు. పట్టణ పరిశుభ్రతపై ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రతి రోజు క్రమం తప్పకుండా శుభ్రత పనులు చేపట్టాలని సిబ్బందికి సూచనలు చేశారు. ప్రజలకు ఆరోగ్యకరమైన



వాతావరణం కల్పించడం మున్సిపాలిటీ ప్రధాన బాధ్యత అని తెలిపారు. ఈ తనిఖీలలో శానిటేషన్ సూపర్వైజర్లు లక్ష్మీనారాయణ, శివప్రసాద్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను సన్మానించిన వ్యవసాయ సిబ్బంది



బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 13:

శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని బండి ఆత్మకూరు వ్యవసాయ సిబ్బంది సన్మానించారు. శుక్రవారం సాయంత్రం మూడవ విడత అన్నదాత సుఖీభవ పిఎఫ్ కిసాన్ పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి బండి ఆత్మకూరులోని లక్ష్మీ జనార్ధన స్వామి దేవాలయంలో ఒక సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తో పాటు గ్రామీణ వ్యవసాయ సిబ్బంది అందరూ పాల్గొని ఎమ్మెల్యేను సన్మానించి సత్కరించారు.

# ప్రజా సమస్యలపై ఆందోళనకు పాదయాత్ర ఆరంభం

పల్లె వెలుగు

సురక్షితమైన తాగునీరు అందించలేని దుస్థితిలో ప్రభుత్వం(20 ఏళ్ల నుంచి విజ్వేశ్వరం పైపుల ప్రాజెక్టు పూర్తి చేయకపోవడం సిగ్గుచేటు : డి రమాదేవి ప్రజాశక్తి భీమవరం (పశ్చిమగోదావరి జిల్లా) : రాష్ట్రంలో ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని చిన్న చిన్న సమస్యలు కూడా పరిష్కరించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని, ఈ నేపథ్యంలో పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రజా సమస్యలపై చేపట్టిన ప్రజా చైతన్య పాదయాత్ర ఆందోళనకు ఆరంభమని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి రమాదేవి అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి జెఎన్వి గోపాలన్ నేతృత్వంలో చేపట్టిన ప్రజా చైతన్య పాదయాత్ర శుక్రవారం నరసాపురంలో 16వ రోజు సాగిన పాదయాత్రలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ జిల్లాలో 26 రోజుల పాటు సాగుతున్న ఈ పాదయాత్ర ఈ నెల 23వ తేదీన ముగింపుతో ప్రజా ఉద్యమానికి నాంది పలకనుందని తెలిపారు. 20 ఏళ్ల నుంచి విజ్జేశ్వరం నుంచి పైప్‌లైన్ వేసి



సురక్షితమైన తాగునీరు అందిస్తామని గొప్పలు చెబుతున్నారు తప్ప ఇప్పటివరకూ పూర్తి చేయకపోవడం దారుణమన్నారు. పాదయాత్ర దళ పంచాయతీలకు ఉండే అధికారాలపై కోత పెట్టింది. ప్రజాస్వామిక ప్రణాళికలు రూపొందించుకునే హక్కును కాలరాసి కేంద్రీకృత డిజిటల్ నియంత్రణ కిందకు తీసుకొచ్చింది. వ్యవసాయ పనుల సీజన్‌లో ఈ పథకం అమలును స్తంభింపచేయడం ద్వారా గ్రామీణ ప్రాంత ధనిక రైతాంగం వ్యవసాయ కార్మికుల శ్రమశక్తిని కారుచౌకగా దోచుకునే వర్గ పక్షపాతంతో కూడుకున్న పథకం ఇది. అంతేకాదు, రాజ్యాంగంలో పొందుపరిచిన ఆదేశిక సూత్రాలు, సమాఖ్యతత్వంపై ప్రత్యక్ష దాడికి ఉద్దేశించినది ఈ పథకం. ఈ అధికార చౌర్యం మూలంగా నిరుద్యోగం మరింత తీవ్రతరమై వలసల పెరుగుదలకు దారితీస్తుందని, గ్రామీణ ప్రాంత పేదలు తిరిగి భూస్వాముల, వడ్డీ వ్యాపారుల విషపు కోరలకు బలికావాల్సి వస్తుందని ప్రజలకు తెలియచెప్పాలి. నాయకులు సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్వి గోపాలన్ మాట్లాడుతూ సంపన్నులకు భూములు క్రమబద్ధీకరించడానికి ప్రభుత్వం చేసే చొరవ పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడంలో లేదని విమర్శించారు. ఉండి నియోజకవర్గంలో సాగిన ఇళ్లు కూల్చివేత ఇతర చోట్ల కూడా కొనసాగే దిశగా పాలకులు వహరిస్తున్నారన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కౌరు పెద్దిరాజు, జిల్లా కమిటీ సభ్యులు జక్కంశెట్టి సత్యనారాయణ, గొర్ల రామకృష్ణ, పి పూర్ణ, ఎ అజయకుమారి, సూర్నీడు వెంకటేశ్వరరావు, కె క్రాంతిబాబు, మామిడిశెట్టి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరులో బీజేపీ 'ప్రశిక్షణ మహాభియాన్' సాఫల్యం





**కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు: జిల్లా నేతల ఉద్ఘాటన**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు, కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ సూచనలతో జిల్లావ్యాప్తంగా 'పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ - 2026' కార్యక్రమాలు ఉత్సాహంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని కల్లూరు అర్బన్-2 మండలంలో కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించారు. ఏడు అంశాలపై లోతైన విశ్లేషణ: కల్లూరు అర్బన్-2 మండల అధ్యక్షుడు భార్గవ్ రామ్ అధ్యక్షతన జరిగిన ఈ శిక్షణా కార్యక్రమంలో మొత్తం ఏడు (7) కీలక అంశాలపై (కాలంశాలు) మేధోమధనం సాగింది. పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ పథకాలు, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం వంటి విషయాలపై వివిధ రంగాల వక్తలు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. నేతల పిలుపు: ఈ సందర్భంగా ప్రశిక్షణ జిల్లా కన్వీనర్ రామస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాలతి, పాణ్యం అసెంబ్లీ ఇంచార్జి జి.ఎస్. నాగరాజు యాదవ్ ప్రసంగిస్తూ.. క్రమశిక్షణతో కూడిన కార్యకర్తలే బీజేపీ బలమని కొనియాడారు. ప్రతి కార్యకర్త పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ఆశయ సాధనే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు.(హాజరైన ప్రముఖులు: ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, జిల్లా పదాధికారులు, వివిధ విభాగాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో మహిళా కార్యకర్తలు మరియు మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు. శిక్షణ పొందిన కార్యకర్తలు ఉత్సాహంతో పార్టీ బలోపేతానికి కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా ప్రతిన పూనారు.

# ఉత్తమ ఫలితాలు సాధించాలి -తల్లిదండ్రుల గౌరవాన్ని నిలబెట్టాలి

**విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలి**

**హొళగుంద పల్లె వెలుగు మార్చి 13**





పదవ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి విద్యార్థులు తమ తల్లిదండ్రులకు గౌరవం తీసుకు రావాలని ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి అన్నారు. హొళగుంద మండలం గజ్జహల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదవ తరగతి విద్యార్థులు సరస్వతి పూజా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని దానికి అనుగుణంగా ప్రయత్నిస్తే విజయం మన సొంతం అవుతుందన్నారు. విద్యార్థి దశలో ఎలా చదవాలి, ప్రణాళికలు ఎలా రూపొందించుకోవాలి, సమస్యలను ఎలా ఎదుర్కోవాలి, నిరాశ చెందక లక్ష్యాలను ఎలా చేరుకోవాలి, పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలి, పునశ్చరణ పద్ధతులు, నాయకత్వ లక్షణాలపై విద్యార్థులతో తెలిపారు. పాఠశాలలో 10వ తరగతి 37 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. విద్యార్థులకు ఎంపీపీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రావణి విద్యార్థులకు పెన్నులు బహుకరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వరలక్ష్మి, చందన, జిలన్, ఈరన్న, ప్రవీణ్, పార్వతీ, శాంతి, సునీత తదితరులు పాల్గొనారు.

# మహిళా రక్షణే ధ్యేయం: 'వన్ స్టాప్ సెంటర్' సేవలను వినియోగించుకోవాలి



**ఆదోని ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళలకు ప్రత్యేక అవగాహన సదస్సు**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని, జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిణి పి. విజయ ఆదేశాల మేరకు ఆదోని ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళల భద్రత, ఆరోగ్యం మరియు వారికి ఉన్న చట్టపరమైన వెసులుబాటులపై ఈ సందర్భంగా విస్తృత అవగాహన కల్పించారు. మానసిక ఆరోగ్యమే ముఖ్యం: కార్యక్రమంలో పాల్గొన్న వన్ స్టాప్ సెంటర్ ప్రతినిధులు మాట్లాడుతూ.. శారీరక ఆరోగ్యంతో పాటు మహిళలు తమ మానసిక ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఒత్తిడి, వేధింపులు ఎదురైనప్పుడు మౌనంగా ఉండకుండా ధైర్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అండగా నిలిచే వన్ స్టాప్ సెంటర్: బాధిత మహిళలకు ఒకే చోట వైద్యం, కౌన్సెలింగ్, మరియు న్యాయ సహాయం అందించే 'వన్ స్టాప్ సెంటర్' సేవలను గురించి వివరించారు. అత్యవసర సమయాల్లో మహిళలు సంప్రదించాల్సిన హెల్ప్‌లైన్ నంబర్లపై అవగాహన కల్పించారు. ఏదైనా ఆపద కలిగినప్పుడు తక్షణమే అధికారులను సంప్రదించాలని కోరారు. పాల్గొన్న సిబ్బంది: ఈ అవగాహన కార్యక్రమంలో వన్ స్టాప్ సెంటర్ పారా మెడికల్ సిబ్బంది రేష్మా, ఆసుపత్రి సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో మహిళా రోగులు, వారి సహాయకులు పాల్గొన్నారు.

# నల్లమల్ల అడవిలో ఆరిన మంటలు







**మహానంది, పల్లె వెలుగు**

మహానంది పుణ్యక్షేత్రం వెనక భాగంలోని నల్లమల అడవి ప్రాంతంలో రాసుకున్న అగ్గి రవ్వలు క్రమేనా మంటలు వ్యాపించి అడవిఅంతా దగ్ధమయ్యే పరిస్థితి నెలకొంది. గురువారం అర్ధ రాత్రి ఆలయం వెనక భాగంలో నల్లమల్ల అడవి ప్రాంతంలో మంటలు వ్యాపించడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నంద్యాల -బండి ఆత్మకూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాసిర్ జా, మహానంది డిఆర్ఓ హైమావతి, సిబ్బందితో పాటు, నంద్యాల అగ్నిమాపక సిబ్బంది తమ నైపుణ్యాలతో తమ వద్ద ఉన్న యంత్ర పరికరాల ద్వారా మంటలను అదుపుతూ చేశారు. అటవీశాఖ అధికారులు, సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని నిరంతరయంగా పనిచేసే మంటలను అదుపులోకి తీసుకునేందుకు చర్యలు తీసుకున్నారు.ఈ పరిస్థితిని మండల తహసిల్దార్ రమాదేవి, ఎస్ఐఎన్ రామ్మోహన్ రెడ్డిలు పర్యవేక్షించారు. అటవీ శాఖ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చినందుకు వారిని అభినందించారు. అడవుల్లో అగ్ని ప్రమాద నివారణకు చర్యలు: ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మహానంది క్షేత్రం పరిసర నల్లమల అడవి ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు నంద్యాల -బండి ఆత్మకూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాసిర్ జా పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా మహానందిలోని పర్యావరణ కేంద్రం వద్ద ఒక నీటి ట్యాంకర్ ను అందుబాటులో ఉంచామన్నారు.అడవి ప్రాంతాల్లో నేలపై ఆకులు ఎండినా, తుప్పలు వాటి అంతట అవే కుల్లి నేలపై



సారముల ఏర్పడతాయని వాటిని, కాల్చి బూడిద చేయరాదని చెప్పారు. మహానంది క్షేత్రానికి దేవదర్శనార్థం వచ్చే భక్తులు, ప్రజలు అటవీ ప్రాంతాల్లో కాల్చిన సిగరెట్, బీడీలు, మంటలకు సహకరించే వస్తువులు పడే రాదని చెప్పారు. అడవులను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

# పదోవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**పాణ్యం మార్చి 13 పల్లె వెలుగు :**



ఈనెల 16 నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారులు కోటయ్య,సుబ్రహ్మణ్యం తెలిపారు.వారు మాట్లాడుతూ పదోవ తరగతి విద్యార్థులకు మండలంలో ఆరు సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ ఆరు పరీక్ష కేంద్రాలలో మొత్తం 1250 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. విజయానికేతన్ ఇంగ్లీష్ మీడియం ఏ మరియు బీ రెండు సెంటర్లు,గవర్నమెంట్ హై స్కూల్ పాణ్యం,ఎంజి పిఏపిబిసి నెరవాడ,ఏపి టిడబ్ల్యూఆర్ఎస్ పిటిజి బలపనూరు సెంటర్లలో విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు వెల్లడించారు.విద్యార్థులందరికీ డెస్కులపై పరీక్షలు రాయడానికి అన్ని వసతులు ఏర్పాటు చేశామని ప్రతి సెంటర్ కు ఒక చీఫ్ సూపరెంటెంట్ ఒక డిపార్ట్మెంటల్ ఆఫీసర్, ప్రతి రూముకు ఒక ఇన్విజిలేటర్, అవసరమవుచోట ఒక సిట్టింగ్ స్క్వాడ్ కూడా ఏర్పాటు చేయడానికి అధికారులు ఆదేశించారనీ,విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా,ఇంటర్ నెట్‌లో డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్లు కలిగి ఉన్నా అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు మూసి వేయాలన్నారు. ప్రతి కేంద్రంలో హెల్త్ సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు మండల విద్యాధికారులు తెలిపారు.?

# ఎమ్మెల్యే బుడ్డాను సన్మానించిన బిజ్జం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగుమార్చి 13 :**

శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని నంద్యాల జిల్లా బిజెపి కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బిజ్జం వెంకటసుబ్బారెడ్డి సన్మా నించారు. బండి ఆత్మకూరులో మూడో విడత అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం పంపిణీ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని విజయం సిబ్బందితోపాటు బిజెపి కార్యకర్తలు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి కిషన్ మోర్చా అధ్యక్షుడు బిజ్జం మాట్లాడుతూ కేంద్రంలోమోడీ నాయకత్వంలో రైతు సంక్షేమం కొరకు కృషి చేస్తుందని కొనియాడారు. పేద మధ్యతరగతి కుటుంబాల ప్రగతికి మోడీ ప్రభుత్వం కంకణం కట్టుకొని పనిచేస్తున్న విధానాన్ని బిజ్జం ప్రశంసించారు.

# చలివేంద్రం ఏర్పాటుచేసిన మాషా అల్లా వెల్ఫేర్ సొసైటీ

**చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్సై దిలీప్ కుమార్ గురజాల...**

**చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం**

**హొళగుంద పల్లె వెలుగు మార్చి 13**



హొళగుంద మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ నందు మాషా అల్లా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎస్సై దిలీప్ కుమార్ గురజాల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై దిలీప్ కుమార్ చేతుల మీదుగా రిబ్బన్ కత్తిరించి, చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్సై దిలీప్ కుమార్ గురజాల మాట్లాడుతూ వేసవికాలంలో ఎండలు పెరుగుతున్న దృష్ట్యా నిత్యం ప్రయాణికులతో, ప్రజలతో రద్దీగా ఉండే బస్టాండులో చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షణీయమని కొనియాడారు. అదేవిధంగా మాషా అల్లా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మరెన్నో ప్రజా ప్రయోజనకర కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. అనంతరం మాషా అల్లా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఎస్సై దిలీప్ కుమార్ గురజాల,టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ అబ్దుల్ సుభాన్,షఫీఉల్లా తదితరులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాషా అల్లా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మహబూబ్ బాషా,జమియతే అహలే హదీస్ అధ్యక్షుడు సాదిక్, కోశాధికారి ఉమర్, టిడిపి మండల మైనార్టీ అధ్యక్షుడు మోయిన్, సొసైటీ సభ్యులు శాలి షబ్బీర్, షఫీ, రఫీక్,సుభాన్,చాంద్,షాకీర్,తాహెర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజానిధితో గడపగడపకు సీపీఐ

జన క్షేత్రంలో పది రోజులు పూర్తి.



పల్లె వెలుగు నంద్యాల రూరల్.

సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు నంద్యాల పట్టణంలో నిర్వహిస్తున్న 'ప్రజానిధి' సేకరణ కార్యక్రమం శుక్రవారం నాటికి పదవ రోజుకు చేరుకుంది. పార్టీ బలోపేతంతో పాటు క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునే లక్ష్యంతో సీపీఐ నాయకులు పట్టణంలోని గడప గడపకూ, వ్యాపార సంస్థలకు తిరుగుతూ నిధుల సేకరణ చేపట్టారు. సీపీఐ జిల్లా సమితి సభ్యులు పి. మురళీధర్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమన్న నేతృత్వంలో నాయకులు రెండు బృందాలుగా విడిపోయి తాలూకా ఆఫీసు, కరెంట్ ఆఫీసు, సుంకులమ్మ వీధి తదితర ప్రాంతాల్లో పర్యటించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న తరుణంలో, అంతర్జాతీయ ముడిచమురు ధరల సాకుతో గ్యాస్ ధరలు పెంచి సామాన్యుని నడ్డి విరుస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. వేసవి ప్రారంభం కాకముందే పలు వార్డుల్లో తాగునీటి ఎద్దడి మొదలైందని, మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి నీటి సరఫరా మెరుగుపరచాలని కోరారు. అలాగే డ్రైనేజీల పూడిక తీయకపోవడంతో మురుగు నిలిచి దోమల బెడద తీవ్రమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలే అజెండాగా సాగుతున్న ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, నిరుపేదల పక్షాన సీపీఐ రాజీలేని పోరాటాలు కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి నాయకులు డి. శ్రీనివాసులు, లక్ష్మీదేవి, జి. హరినాథ్, సుశీలమ్మ, సరోజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కింద నియోజకవర్గానికి 14.62 కోట్లు

ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి



బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 13: శ్రీశైలం నియోజకవర్గం లో మూడవ విడత అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ ద్వారా 2,5018 మంది రైతుల ఖాతాలోకి 14.062 కోట్లు జమవుతాయని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం బండి ఆత్మకూరులో లక్ష్మీ జనార్ధన స్వామి ఆలయంలో మూడో విడత అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. రెండున్నర గంట పాటు ప్రధానమంత్రి మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని ఎమ్మెల్యే బుడ్డా తో పాటు రైతు సోదరులందరూ తిలకించారు. అంతకుముందు బండి ఆత్మకూరు సమీపంలో పోలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని వరిపైరును ఎమ్మెల్యే బుడ్డా పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ బండి ఆత్మకూరులో 7734 మంది రైతులకు 4.57 కోట్లు మహానంది మండలంలో 4200 మంది రైతులకు 2.47 కోట్లు ఆత్మకూరులో 7257 మంది రైతులకు 4.2 కోట్లు వెలుగోడులో 58277 మంది రైతులకు 3.38 కోట్ల రూపాయల తోపాటు మొత్తం నియోజకవర్గంలో 14.62 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమవుతాయని పేర్కొన్నారు. మూడో విడతలో రాష్ట్ర వాటాగా ఒక రైతుకు నాలుగు వేల చొప్పున కేంద్ర వాటాగా 2000 తో కలిపి 6000 రూపాయలు ప్రతి రైతు కుటుంబానికి జమవుతాయని పేర్కొన్నారు. ఒక్కో రైతు కుటుంబానికి కేంద్రం సాయంతో కలిపి ఏడాదికి 20,000 అనగా కేంద్రం ఇచ్చే 6000 సాయంతో కలిపి రాష్ట్ర ప్రభుత్వం మరో 14000 ఇచ్చిందన్నారు. మొదటి రెండో విడతల్లో 5000 చొప్పున మూడో విడత 4000 చొప్పున రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అస్సాంలోని గౌహతి వేదికగా పిఎం కిసాన్ పథకం 22వ విడత నిధులను గన్నవరం నందు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ మూడో విడత విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు. నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ ద్వారా పిఎం కిసాన్ 2000 రూపాయలు అన్నదాత సుఖీభవ 4000 రూపాయలు నగదు జమఅవుతాయని పేర్కొన్నారు. పీఎం కిసాన్ పథకం కింద అర్హులైన రైతులకు ఏడాదికి 6000 మరియు అన్నదాత సుఖీభవ 14 వేల రూపాయలు మొత్తం 20,000 ఆర్థిక సాయం మూడు సమాన విడతల్లో అందిస్తున్నామని రైతుల వ్యవసాయ అవసరమైన విత్తనాలు ఎరువులు ఇతర పరికరాలు ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల మాజీ కన్వీనర్ నందిపాటి నరసింహారెడ్డి, గ్రామ అధ్యక్షుడు బైరెడ్డి లక్ష్మిరెడ్డి, బూత్ కన్వీనర్ అంజద్ అలీ, తాసిల్దార్ పద్మావతమ్మ, ఎంపీడీవో గాయత్రి, మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్, హౌసింగ్ ఏ ఈ వాసుదేవుడు,డిప్యూటీ ఎంపీడీవోలు పురుషోత్తం, చంద్రమౌళి,నంద్యాల పార్లమెంటరీ టిడిపి ఉపాధ్యక్షుడు, కంచర్ల సురేష్ రెడ్డి టిడిపి డిస్ట్రిబ్యూటరీ వైస్ చైర్మన్ మనోహర్ చౌదరి, బిజెపి కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బిజ్జము వెంకటసుబ్బారెడ్డి, ఎస్సై జగన్మోహన్, ఏ ఎస్ ఐ మా భాష, పోలీసు సిబ్బందితోపాటు వివిధ గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్పీజీ గ్యాస్ ధరల పెంపు - వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల జిల్లాలోని గ్యాస్ వినియోగదారులకు తెలియజేయడమేమనగా, ఆయిల్ కంపెనీల నుండి అందిన సమాచారం మేరకు డొమెస్టిక్ ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధరపై అదనంగా రూ.60/- మరియు కమర్షియల్ ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధరపై అదనంగా రూ.115/- పెంపు జరిగినట్లు తెలియజేయబడిందని జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం జిల్లాలోని ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ల వద్ద తగినంత గ్యాస్ నిల్వలు ఉన్నందున గ్యాస్ వినియోగదారులు ఎటువంటి ఆందోళనకు గురికావలసిన అవసరం లేదని తెలిపారు. అవసరానికి మించిన అదనపు బుకింగ్స్ చేయకుండా వినియోగదారులు సహకరించాలని కోరారు. అలాగే, గృహ వినియోగం కోసం కేటాయించిన డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను హోటల్స్, టిఫిన్ సెంటర్లు లేదా ఇతర వాణిజ్య అవసరాలకు విక్రయించినట్లు తెలిసిన పక్షంలో, సంబంధిత వినియోగదారుల గ్యాస్ సబ్సిడీ నిలిపివేయడమే కాకుండా వారి గ్యాస్ కనెక్షన్ రద్దు చేయుటకు తగిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఇక ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు కూడా ఎట్టి పరిస్థితుల్లోనూ డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు మళ్లించకుండా కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ విషయంలో నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే సంబంధిత డిస్ట్రిబ్యూటర్లపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా వారి లైసెన్సులు కూడా రద్దు చేయబడతాయని తెలిపారు. అదేవిధంగా, గ్యాస్ డెలివరీ సమయంలో వినియోగదారులు బిల్లులో పేర్కొన్న మొత్తానికి మించి డెలివరీ బాయ్స్‌కు ఎటువంటి అదనపు చెల్లింపులు చేయవలసిన అవసరం లేదని స్పష్టం చేశారు.



ఎవరైనా డెలివరీ సిబ్బంది వినియోగదారులతో అమర్యాదగా ప్రవర్తించినా లేదా బిల్లులో ఉన్న మొత్తానికి మించి డబ్బులు డిమాండ్ చేసినా వెంటనే సంబంధిత పౌర సరఫరాల శాఖ డిప్యూటీ తహశీల్దారు, మండల తహశీల్దారు, జిల్లా పౌరసరఫరాల అధికారి లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1967 కు ఫిర్యాదు చేయవలసిందిగా జాయింట్ కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# రైతు సంక్షేమమే ధ్యేయం: ప్యాపిలిలో 'అన్నదాత సుఖీభవ' నిధుల విడుదల







-డోన్ నియోజకవర్గంలో రూ.20.17 కోట్ల లబ్ధి: ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి

పల్లె వెలుగు -ప్యాపిలి

అన్నదాతల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ప్యాపిలి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన 'అన్నదాత సుఖీభవ' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు మూడో విడతగా రూ.6,000 ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ పథకాల ద్వారా డోన్ నియోజకవర్గంలోని రైతులకు భారీగా లబ్ధి చేకూరుతోందని వివరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం రూ.20.17 కోట్లు రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయని తెలిపారు. డోన్, ప్యాపిలి, బేతంచెర్ల మండలాల్లోని 35,011 మంది రైతులకు రూ.14.01 కోట్లు అందుతున్నాయి. పీఎం కిసాన్ 30,848 మంది రైతులకు రూ.6.16 కోట్లు లబ్ధి చేకూరుతోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీని నిలబెట్టుకుంటూ, ప్రతి రైతుకు ఏటా రూ.20,000 అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ఏడాది చివరి విడతగా ప్రతి రైతు ఖాతాలో రూ.6,000 (రాష్ట్ర వాటా రూ.4,000 + కేంద్ర వాటా రూ.2,000) నేడు జమ అవుతున్నాయని వెల్లడించారు. వ్యవసాయానికి బడ్జెట్ భరోసా 202526 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం మొత్తం రూ.8985.41 కోట్లు విడుదల చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.6560.18 కోట్లు కాగా, కేంద్ర ప్రభుత్వ వాటా రూ.2425.23 కోట్లుగా ఉందన్నారు. రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడంలో ఈ పథకాలు వెన్నెముకలా నిలుస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డి సిఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, డోన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా రేణుక, వలసల రామకృష్ణ, తాసిల్దార్ భారతి, ఎంపీడీవో శ్రీనివాసులు, ఏ డి ఏ సునీత, టి శ్రీనివాసులు, ఖాజాపీర్, రాజా నారాయణమూర్తి, సుదర్శన్, కొంగనపల్లె మధు, ప్రసాద్ రెడ్డి, నాగేంద్ర, రామ్మోహన్, మద్దిలేటి,దామోదర్, ఏవో రాజేష్,మధు,రాము, ఆర్సి మద్దిలేటి, ప్రతాపరెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వలసల గ్రామ తాగునీటి కష్టాలకు చెక్: వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి





పల్లె వెలుగు -డోన్

డోన్ మండలం వలసల గ్రామస్తుల దశాబ్దాల కల నెరవేరిందని ఏళ్ల తరబడి తాగునీటి కోసం పడుతున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం వలసల గ్రామంలో నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... గోరుకల రిజర్వాయర్ నుండి పైపులైన్ ఏర్పాటు గతంలో గ్రామస్తులు తాగునీటి కోసం కిలోమీటర్ల మేర నడవాల్సి వచ్చేది. ఈ సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే కోట్ల, గోరుకల్లు రిజర్వాయర్ నుండి నేరుగా గ్రామానికి పైపులైన్ ఏర్పాటు చేయించారు. ఈ పైపులైన్ ద్వారా వాటర్ ట్యాంక్‌కు అనుసంధానం చేసి, అక్కడి నుండి ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా శుద్ధమైన నీరు అందేలా పక్కా ప్రణాళికతో పనులు పూర్తి చేయించారు. విద్యుత్ సమస్యలపై ప్రత్యేక దృష్టి కేవలం నీటి సమస్యే కాకుండా, గ్రామంలో అస్తవ్యస్తంగా ఉన్న విద్యుత్ సరఫరాను మెరుగుపరచడానికి కూడా ఎమ్మెల్యే చర్యలు చేపట్టారు. లో-వోల్టేజ్ సమస్యలు లేకుండా కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, విద్యుత్ లైన్ల మరమ్మతులకు అధికారులను ఆదేశించారు. హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు తమ గ్రామానికి స్వచ్ఛమైన నీటిని అందించినందుకు వలసల గ్రామస్తులు ఎమ్మెల్యే కు ఘనస్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వలసల రామకృష్ణ, శ్రీనివాసులు స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు :

## కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

సోషల్ మీడియా వేదికల్లో అనుచిత వ్యాఖ్యలు, అసత్య ప్రచారాలు, వ్యక్తుల గౌరవానికి భంగం కలిగించే పోస్టులు చేయడం చట్ట విరుద్ధమని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాజంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా సోషల్ మీడియాను దుర్వినియోగం చేసే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో తప్పుడు వార్తలు, ద్వేషపూరిత వ్యాఖ్యలు లేదా అసభ్యకర పోస్టులు చేసినట్లయితే గుర్తించి సంబంధిత వ్యక్తులపై



కేసులు నమోదు చేస్తామని కర్నూలు ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. సోషల్ మీడియా లో ఎటువంటి సమాచారం అయినా నిజానిజాలు తెలుసుకున్న తర్వాత మాత్రమే షేర్ చేయాలి. అసత్య ప్రచారాలు , ద్వేషపూరిత వ్యాఖ్యలు చేయడం చట్టపరంగా శిక్షార్హం. ఇతరుల వ్యక్తిగత గౌరవాన్ని దెబ్బతీసే పోస్టులు, కామెంట్లు చేయకూడదు. సామాజిక విభేదాలు, మత విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులను ఎట్టి పరిస్థితుల్లోనూ షేర్ చేయకూడదు. అనుమానాస్పద లేదా అనుచిత పోస్టులు గమనించిన వెంటనే పోలీసులకు లేదా సైబర్ క్రైమ్ విభాగానికి సమాచారం ఇవ్వాలి. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా ఉపయోగించి సమాజంలో శాంతి భద్రతలను కాపాడటంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ కోరారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం






మహానంది, పల్లె వెలుగు

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెలుగుదేశం పార్టీ నేతలు పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం గోపవరం గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం వద్ద అన్నదాత సుఖీభవ, పిఎం కిషన్ 3వ విడత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని 4, 200మంది రైతులకు రూ.2. 47 కోట్ల చెక్కును మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో తేదేపా నేతలు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ...అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల కింద, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, రైతుల ఖాతాలోకి నగదు జమ చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి, మండల అధ్యక్షుడు కంచర్ల శివయ్య, మండల క్లస్టర్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి,తిమ్మాపురం సొసైటీ చైర్మన్ వెంకట రంగయ్య, మండల యూనిట్ ఇన్చార్జి భాష్యం రాముడు గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు మధు, బిజెపి మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్, జనసేన నాయకులు మారెడ్డి రామయ్య, నల్లబోతుల మల్లికార్జున, టిడిపి నాయకులు క్రాంతి కుమార్ యాదవ్, హరి ప్రసాద్ రెడ్డి, పాశం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: మంత్రి ఎన్ఎండి ఫరూక్







**బిల్లాపురం గ్రామంలో ఘనంగా 'అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్' నిధుల పంపిణీ. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఫరూక్, జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి.**

పల్లె వెలుగు నంద్యాల రూరల్.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల మండలం బిల్లాపురం గ్రామంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 'అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్' పథకం మూడవ విడత నిధుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి ఎన్ఎండి ఫరూక్ మరియు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ, గతంలో ఇచ్చిన హామీ మేరకు 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా ప్రతి రైతు కుటుంబానికి పెట్టుబడి సాయం అందిస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకానికి తోడుగా రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులు జోడించి రైతులకు ఆర్థిక అండగా నిలుస్తోందన్నారు. ఎక్కడా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, అవినీతికి తావులేకుండా పారదర్శక విధానంలో ఈ నిధులు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నాయని చెప్పారు. వ్యవసాయ పనులు ప్రారంభమయ్యే సమయంలోనే ఈ ఆర్థిక సాయం అందడం వల్ల రైతులు అప్పుల భారానికి గురికాకుండా తమ అవసరాలను తీర్చుకునే అవకాశముందని తెలిపారు. సాగునీరు, ఎరువులు, విత్తనాల సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. నంద్యాల జిల్లాను వ్యవసాయ రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, నంద్యాల జిల్లాలో ఇప్పటివరకు 'అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్' పథకం ద్వారా సుమారు రూ.400 కోట్ల ఆర్థిక సహాయం రైతులకు అందిందన్నారు. అందులో ఒక్క నంద్యాల నియోజకవర్గానికే సుమారు రూ.25 కోట్ల నిధులు లభించాయని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాన్ని రైతులు సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఆమె సూచించారు. మైక్రో ఇరిగేషన్ ద్వారా ఎస్సీ/ఎస్టీలకు 100 శాతం సబ్సిడీ, ఐదు ఎకరాల లోపు భూమి కలిగిన చిన్నకారు రైతులకు 90 శాతం సబ్సిడీ లభిస్తుందని కలెక్టర్ వివరించారు. సాగునీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. రైతు సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'అన్నదాత సుఖీభవ' మరియు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'పీఎం కిసాన్' పథకాలు వ్యవసాయాన్ని పండుగలా మార్చుతున్నాయని తెలిపారు. నంద్యాల జిల్లా జీడీపీ (జి డి పి)లో వ్యవసాయ రంగం కీలక పాత్ర పోషిస్తోందని, జిల్లా ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి రైతుల కృషి ఎంతో ముఖ్యమని ఆమె అన్నారు. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులను సమర్థంగా వినియోగించుకుంటూ సంప్రదాయ పంటలతో పాటు వాణిజ్య పంటల సాగు వైపు రైతులు దృష్టి సారించాలని సూచించారు. ఆధునిక వ్యవసాయ సాంకేతికతను అనుసరించడం ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు సాధించవచ్చని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకొని జిల్లాను వ్యవసాయ రంగంలో ఆదర్శంగా నిలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిల్లాపురం గ్రామ ఇంచార్జి చిలకల చిన్నయ్య, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ సురేష్ కుమార్, గౌడ్ కన్నాయోహన్, రామకృష్ణారెడ్డి, రంగ ప్రసాద్, పుల్లయ్య, మునగాల విశ్వనాథ్ రెడ్డి, తులసీశ్వర్ రెడ్డి, బుగ్గ రాముడు, ఇమ్మడి శ్రీనివాసులు, బాలరాజు, బోప్ప బాలుడు, రాజగోపాల్ తదితర ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు మరియు బిల్లాపురం గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సామూహిక మరుగుదొడ్ల స్థలం ఆక్రమిస్తే కఠిన చర్యలు

**డిప్యూటీ ఎండిఓ హరుణ్ రషీద్..**

**మొలగవల్లి 5వ వార్డులో స్థలాన్ని పరిశీలించిన అధికారులు..**




హోళగుంద పల్లె వెలుగు మార్చి 13

ఆలూరు మండలం మొలగవల్లి గ్రామంలోని 5వ వార్డు పరిధిలో ఉన్న సామూహిక మరుగుదొడ్ల స్థలం ఆక్రమణకు గురవుతుందన్న కాలనీవాసుల ఆందోళనల నేపథ్యంలో అధికారులు స్పందించారు. శుక్రవారం డిప్యూటీ ఎండిఓ హరుణ్ రషీద్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ రామకృష్ణ నాయుడు కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎండిఓ హరుణ్ రషీద్ మాట్లాడుతూ, సామూహిక మరుగుదొడ్ల స్థలాన్ని ఎవరైనా ఆక్రమిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. త్వరలోనే నిధులు సమీకరించి స్థలాన్ని సర్వే చేసి రాళ్లు పాతి కంచె ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే మొలగవల్లి గ్రామ పరిధిలో పంచాయతీకి చెందిన ప్రభుత్వ స్థలాలను ఎవరైనా ఆక్రమిస్తే వాటిని వెంటనే స్వాధీనం చేసుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో తొలి తెలుగు కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు





పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

తెలుగు సాహిత్యానికి విశిష్టమైన సేవలు అందించి , రామాయణాన్ని తెలుగు భాషలోనికి అనువదించిన తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతి వేడుకలను పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్ లు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మొల్ల జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ లు మాట్లాడుతూ ...తెలుగు సాహిత్యంలో మొల్ల కవిత్వం ప్రత్యేక స్థానం సంపాదించిందని, ఆమె రచనలు తెలుగు భాషకు అమూల్యమైన సంపదగా నిలిచాయన్నారు. ఆమె రచనలు అనాటి మహిళల్లో చైతన్యం, జాగృతి కలిగించడంలో కీలక పాత్ర పోషించాయన్నారు. ప్రతి ఒక్కరూ సాహిత్యంపై ఆసక్తి పెంపొందించుకుని గొప్ప వ్యక్తుల ఆదర్శాలను అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ జావేద్, ఎఆర్ ఎస్సైలు, ఎఆర్ పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పన్నులు చెల్లించని మొండి బకాయిదారులపై కఠిన చర్యలు

**ప్రతిరోజు మొండి బకాయిదారుల ఆస్తులు జప్తు**

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :



ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియడానికి మరికొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉన్న నేపథ్యంలో, ఇకపై దీర్ఘకాలంగా పన్నులు చెల్లించని మొండి బకాయిదారులపై కఠిన చర్యలు తీసుకుని ప్రతిరోజు ఆస్తుల జప్తు ప్రక్రియ చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో రెవెన్యూ విభాగ సిబ్బంది, అడ్మిన్‌లతో నిర్వహించిన సమావేశంలో పన్ను వసూళ్ల పురోగతిపై సమీక్ష చేపట్టారు. ఆర్ఐలు, సచివాలయాల వారీగా వసూళ్ల పురోగతిపై సమీక్షించి, లక్ష్యాలను త్వరితగతిన సాధించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. టాప్‌లో ఉన్న మొండి బకాయిదారుల ఆస్తులను సీజ్ చేయాలని, ఎలాంటి ఒత్తిడిలకు తలొగ్గొద్దని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆర్వోలు జునైద్, స్వర్ణలత, వాజిద్, ఆర్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రేడ్ లైసెన్స్ పాత రుసుములతోనే చెల్లించండి

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**



**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ట్రేడ్ లైసెన్స్ రుసుములను పాత ధరల ప్రకారమే చెల్లించే వెసులుబాటు కల్పించినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యాపారస్తులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని నిర్ణీత గడువులోగా ట్రేడ్ లైసెన్స్ రుసుములు చెల్లించాలని సూచించారు.ట్రేడ్ లైసెన్స్ రుసుముల తగ్గింపునకు సంబంధించి గత నెల 6వ తేదీన మంత్రి టీజీ భరత్ తగ్గించాలని నిర్ణయించి, తగ్గించే అంశంపై ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలిపారు. అనంతరం పరిపాలన అనుమతులు, సాంకేతిక సమస్యలను పరిష్కరించి ప్రస్తుతం పాత ధరల ప్రకారమే వసూలు చేసేలా కల్పించిన వెసులుబాటును వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేర్కొన్నారు. ఈ నెల 31వ తేదీ వరకు గడువు ఉంటుందని, తదనంతరం అపరాధ రుసుముతో చెల్లించాల్సి ఉంటుందని కమిషనర్ పేర్కొన్నారు.

## ఆదర్శ రైతు ఎస్కే వలి సాగు చేస్తున్న పంటల పరిశీలన

**పల్లె వెలుగు -ప్యాపిలి**

ప్యాపిలి మండల కేంద్రమైన ప్యాపిలి పట్టణానికి చెందిన ఆదర్శ రైతు ఎస్కే వలి తన పొలంలో సాగు చేస్తున్న పంటలను డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి సందర్శించారు.శుక్రవారం ఆయన సాగు చేస్తున్న గుజరాత్ 32 రకం వేరుశనగ మరియు పామాయిల్ తోటలను ఏడీఏ సునీత, ఏఓ రాజేష్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతు ఎస్కే వలి ఆధునిక సాగు పద్ధతులను పాటిస్తూ అధిక దిగుబడి సాధించే దిశగా అడుగులు వేయడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా గుజరాత్ 32 వేరుశనగ రకం ఈ ప్రాంత వాతావరణానికి అనుకూలంగా ఉండి, మంచి నాణ్యమైన దిగుబడిని ఇచ్చే అవకాశం ఉందని వారు అభిప్రాయపడ్డారు. అలాగే అంతర పంటగా లేదా ప్రధాన పంటగా పామాయిల్ సాగు



చేయడం వల్ల రైతులకు దీర్ఘకాలికంగా ఆర్థిక స్థిరత్వం లభిస్తుందని పేర్కొన్నారు. పంటల ఎదుగుదల మరియు రైతు తీసుకుంటున్న జాగ్రత్తల పట్ల అధికారులు పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలను, అధికారుల సూచనలను సద్వినియోగం చేసుకుని ఇతర రైతులు కూడా ఇలాగే లాభసాటి వ్యవసాయం వైపు మొగ్గు



చూపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, వలస రామకృష్ణ, కాజా పీర్, ఏ డి ఏ సునీత, ఏవోలు శ్రీనివాసరెడ్డి, రాజేష్, సుదర్శన్, కొంగనపల్లి మధు, ప్రసాద్ రెడ్డి, దస్తగిరి, స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా అన్నదాత సుఖీభవ: ఎమ్మెల్యే







**సి బెళగల్ పల్లెవెలుగు మార్చి 13**

అన్నదాతలో ఎల్లవేళలా సుఖంగా ఉండాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ పేరుతో అన్నదాతలకు అండగా నిలుస్తున్నారని కోడుమూరు శాసనసభ్యులు అన్నారు శుక్రవారం సి బెళగల్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయం నందు అన్నదాత సుఖీభవ పీఎం కిషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రైతులకు ఆర్థికంగా అండగా నిలవడానికి కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం కలిసి పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లో నిధులను జమ చేయడం జరిగిందని తెలిపారు.రైతు సంక్షేమమే దేశాభివృద్ధికి బాట వేస్తుందని పేర్కొంటూ, రైతులు బలంగా ఉంటేనే ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని ఎమ్మెల్యే అన్నారు. మొత్తం మీద 2025-26 సంవత్సరానికి గాను రాష్ట్ర వ్యాప్తంగా 8985 కోట్ల రూపాయలను సుమారు 46 లక్షల రైతులకు మూడు విడతలుగా అందిచడం జరిగింది అన్నారు. ముఖ్యంగా కోడుమూరు నియోజవర్గానికి 35052 రైతులకి సుమారు 19.72 కోట్ల రూపాయలను ఇవ్వడం జరిగిందన్నారు.రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తూ సంక్షేమాన్ని అందిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో కర్నూలు వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్నిసార్ల రెడ్డి సాంకేతిక వ్యవసాయ అధికారి కర్నూల్ శ్రీ వర్ధన్ రెడ్డి కోడుమూరు మండల వ్యవసాయ అధికారి ఎన్ రవి ప్రకాష్ గౌడ్ మండల వ్యవసాయ అధికారి దస్తగిరి రెడ్డి మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ బెలగల్ మండల కన్వీనర్ చంద్రశేఖర్ మండల తాసిల్దార్ వెంకటలక్ష్మి ఎంపీడీవో రాణమ్మ ఎస్ఐ వేణుగోపాల్ రాజు సింగల్ విండో చైర్మన్ చిన్న తిమ్మప్ప పోల్కల్ అమర్నాథ్ వీరన్న గౌడ్ ధనుంజయ్ గూడూరు మండల కన్వీనర్ సురేష్ కూటమిప్రజాప్రతినిధులు,వ్యవసాయ శాఖ అధికారులు, టీడీపీ నాయకులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలకు వేగవంతంగా పనులు పూర్తి చేయాలి

**మార్చి 16 నుండి భక్తులకు అన్నప్రసాదం వితరణ ప్రారంభం...టీటీడీ జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం**





**ఒంటిమిట్ట పల్లె వెలుగు ప్రతినిధి:**

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వారి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని టీటీడీ జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన ఒంటిమిట్టలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు,ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వారి దర్శనానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మార్చి 16 నుండి నిత్య అన్నప్రసాదం వితరణ ప్రారంభించనున్నట్లు తెలిపారు. టీటీడీలోని అన్ని విభాగాలు జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకొని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.అలాగే ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన నిత్య అన్నప్రసాద భవనాన్ని మార్చి 16న ప్రారంభించనున్నట్లు తెలిపారు,అనంతరం ఆయన అధికారులతో కలిసి ఆలయ నాలుగు మాడ వీధులు, నిత్య అన్నప్రసాద భవనం, శ్రీ సీతారాముల కల్యాణ వేదికలను పరిశీలించి పలు సూచనలు చేశారు,తదుపరి టీటీడీ మరియు జిల్లా అధికారులతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీటీడీ సీఈ శ్రీ టి.వి.సత్యనారాయణ, ఎస్ఈ (ఎలక్ట్రికల్) శ్రీ వెంకటేశ్వర్లు, గార్డెన్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు, డిప్యూటీ ఈవోలు శ్రీ శివప్రసాద్, శ్రీ సెల్వం, డీఈ (ఎలక్ట్రికల్) శ్రీ రవి శంకర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్ విద్యార్థిని గోల్డ్ మెడల్ కైవసం

**నంద్యాల ప్రతినిధి. మార్చి 13 (పల్లె వెలుగు ):**

ఆల్ ఇండియా స్థాయిలో జరిగిన సీనప్స్ (కౌన్సిల్ ఆఫ్ నర్చారింగ్ అకాడమిక్ పొటెన్షియల్ ఇన్ స్టూడెంట్స్ )ఒలంపియాడ్ పరీక్షల్లో నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సాయిబాబా నగర్ బ్రాంచ్ విద్యార్థిని అయిన జి.లహరి ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకు సాధించి లాప్టాప్ మరియు గోల్డ్ మెడల్ పొందిన సందర్భంగా బ్రాంచ్ ప్రిన్సిపాల్ దివ్య ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఆర్ అండ్ డి హెడ్ నరేష్ , రూప్ కోష్ , ఏ జి ఎం ప్రశాంత్ ఆర్ఐ చంద్రమౌళీశ్వర్ రెడ్డి జెడ్ సి శివ, నాగలక్ష్మి, తస్లీమ్ బ్రాంచ్ ప్రిన్సిపల్స్ అంజనీ దేవి,రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ బ్రాంచెస్ స్థాపించిన రెండో సంవత్సరంలోనే ఆల్ ఇండియా





స్థాయిలో ఐదు ర్యాంకులు సాధించడం హర్షనీయమని అన్నారు. ప్రిన్సిపల్ దివ్య తేజ మాట్లాడుతూ ఐఎస్ఈవో విభాగంలో 56వ ర్యాంకు సాధించిన శ్రీవల్లి 87వ ర్యాంక్ సాధించిన ఎస్ లాలిత్య ఐఎస్ఎస్ఓ విభాగంలో 41వ ర్యాంకు సాధించిన తన్విక రెడ్డి 100 లంక సాధించిన తన్వితలకు మెడల్స్ అందజేసి సత్కరించారు. మెడల్స్ సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులకు ఎందుకు ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు ఏ జి ఎం ప్రశాంత్ మాట్లాడుతూ ఈ విధంగా కేవలం అకాడమిక్స్ లోనే కాక కాంపిటేటివ్ ఎగ్జామ్స్ నందు అన్నింటిలో ముందుకు వెళ్తున్న మా నారాయణ విద్యార్థులకు మా అభినందనలు అని అభినందనలు తెలియజేశారు.ఇటువంటి విజయాలు సాధించడానికి మమ్మల్ని ప్రోత్సహిస్తున్న నారాయణ యాజమాన్యానికి వైస్ ప్రిన్సిపాల్ విజయదుర్గ ఏవో హరి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## అక్రమ కట్టడాలపై నోటీసు



**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం తిమ్మాపురం, అబ్బీపురం సరి హద్దుల్లోని ఎంపీడీవో, సచివాలయం పక్కన గల కాలువలో అక్రమ కట్టడాలు వెలుస్తున్నాయని,వర్షాకాలంలో ఈ కట్టడాలతో వరద నీరు ఇళ్లల్లోకి వచ్చే ప్రమాదం ఉందని గ్రామస్థులు అధికారులకు మౌఖీకా ఫిర్యాదు చేశారు.శుక్రవారం డిప్యూటీ ఎంపీడీవో భార్గవి లత ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి సుమాంజలి అక్రమ కట్టడాల దారులను గుర్తించి నోటీసులు అందజేశారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం -నెట్టేకల్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్



**క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన టిడిపి యువనేత మారుతి నాయుడు.**

**మొదటి బహుమతి 20,016.**

**రెండవ బహుమతి15,016.**

**నెట్టేకల్ టిడిపి నాయకులు మహేష్ యాదవ్ .**



**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని మండల పరిధిలోని నెట్టేకల్ గ్రామంలో ఉగాది పండుగ పురస్కరించుకొని నెట్టికల్ ఛాలెంజర్స్ ట్రోఫీ క్రీడలను నిర్వాహకులు ఈరన్న, వీరారెడ్డి, వీరాంజి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది. ఈ క్రికెట్ టోర్నమెంట్ కి ముఖ్య అతిథులుగా టిడిపి నాయకులు మారుతి నాయుడు, భువనేశ్వరి జువెలర్స్ యాజమాన్యం కురువ రఘు



నెట్టేకల్ టిడిపి సీనియర్ నాయకులు, సీనియర్ జర్నలిస్ట్ మహేష్ యాదవ్ లు ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం వారు క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో మేలు చేస్తాయని, విద్యతోపాటు, క్రీడలతో కూడా ఎంతో ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు.

# రైతులకు ఉగాది కానుక: 'అన్నదాత సుఖీభవ' మూడో విడత నిధులు విడుదల







**పల్లె వెలుగు -డోన్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతాంగానికి కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది. 'మంచి ప్రభుత్వం – రైతన్న సేవలో' కార్యక్రమంలో భాగంగా, ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గం, సూరంపల్లి వేదికగా 'అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ 3.0' నిధులను శుక్రవారం విడుదల చేశారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి పాల్గొని, రైతులకు అందుతున్న ఆర్థిక భరోసాపై హర్షం వ్యక్తం చేశారు. రూ. 20,000 ఆర్థిక సాయం లక్ష్యం పూర్తి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఏడాదికి రూ. 20,000 ఆర్థిక సాయాన్ని అందించే ప్రక్రియ ఈ మూడో విడతతో విజయవంతంగా పూర్తయింది.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 46.85 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరింది. ఒక్కో రైతు ఖాతాలో రూ. 6,000 (కేంద్ర వాటా రూ. 2,000 + రాష్ట్ర వాటా రూ. 4,000) జమ అయ్యాయి. ఈ విడత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రూ. 2,676 కోట్లు వెచ్చించాయి. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ. 1,874 కోట్లు. ఇప్పటికే రెండు విడతల్లో రూ. 14,000 అందించిన ప్రభుత్వం, నేటి రూ. 6,000తో కలిపి ఏడాదికి ప్రకటించిన రూ. 20,000 సాయాన్ని పూర్తి చేసింది. రైతు సంక్షేమమే ధ్యేయం – మన్నె సుబ్బారెడ్డి ఈ సందర్భంగా ఏపీ ఎస్ ఎస్ డి సి ఎల్ చైర్మన్ మన్నె సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. "ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతులకు విత్తనం నుండి విక్రయం వరకు ప్రభుత్వం అండగా ఉంటోంది. ఉగాది పండుగ ముందే రైతుల ఖాతాల్లో నగదు జమ చేయడం వారి సాగు అవసరాలకు ఎంతో ఊరటనిస్తుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, భారీ సంఖ్యలో రైతులు, కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో ఎల్. కే. జి మరియు నర్సరీ విద్యార్థుల నైపుణ్య ప్రదర్శన







**కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏ జి మ్ రమేష్ కుమార్ మరియు నరేష్.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని నారాయణ కళాశాల డీన్ వెంకటేష్ అతిథులుగా విద్యార్థుల తల్లి దండ్రులు విచ్చేసారు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించినటువంటి లక్ష్మి రెడ్డి స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ (ఎస్ ఎల్ సి) అంటే విద్యార్థి తన తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులతో కలిసి తన చదువు, ప్రగతి మరియు సాధనలను స్వయంగా వివరించే సమావేశం ఈ రోజు తో ఎస్ ల్ సి కార్యక్రమం మూడవ రోజు అని అన్నారు ఇందులో విద్యార్థి నాయకత్వం వహిస్తూ, తన క్లాస్‌వర్క్, ప్రాజెక్టులు మరియు అభ్యాస ప్రక్రియను ప్రదర్శిస్తారు, దీని ద్వారా వారి బాధ్యత మరియు ఆత్మవిశ్వాసం పెరుగుతాయని ఏ జి మ్ రమేష్ కుమార్ తెలిపారు విద్యార్థి తన పని ప్రదర్శన ద్వారా తానేం నేర్చుకున్నాడో వివరిస్తాడు. విద్యార్థి ప్రెజెంటర్ (నిర్వహకుడు), తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా ఉంటారు. అభ్యాసంలో బాధ్యత, స్వీయ-మూల్యాంకనం మరియు కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించడం.విద్యార్థి తన బలాలు, బలహీనతలను తెలుసుకుని,తదుపరి లక్ష్యాలను నిర్దేశించుకోవడానికి ఇది సహాయపడుతుంది సాధారణంగా జరిగే పేరెంట్-టీచర్ మీటింగ్ (పి టీ మ్ )లో ఉపాధ్యాయులు మాట్లాడితే, ఎస్ ల్ సి లో విద్యార్థి తన ప్రగతిని తానే పంచుకుంటాడు.ఉపాధ్యాయులు విద్యార్థులతో వారి ఆసక్తులపై చర్చించిన తర్వాత ఒక నిర్దిష్ట సబ్జెక్టును కేటాయిస్తారు. అప్పుడు విద్యార్థులు యూనిట్ నుండి ఒకటి/రెండింటి నుండి నేర్చుకున్న ఒక నిర్దిష్ట భావనను తీసుకొని తల్లిదండ్రులకు వారి అవగాహనను అందిస్తారని ఆర్ న్ డి హెడ్ నరేష్ వివరించారు ప్రెజెంటేషన్ సాధారణంగా చాలా సృజనాత్మకంగా చేయబడుతుంది, ఇందులో చార్ట్/ పీపీ టీ / గేమ్-బేస్డ్/ పజిల్-బేస్డ్/ రోల్-ప్లేలు దోహద పడతాయని కళాశాల డీన్ వెంకటేష్ అన్నారు.

# ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ : కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్









**ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, కర్నూలు డీఎస్పీ జె.బాబూ ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్ ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు మరియు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ... ఆటో డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చన్నారు.వేగంగా వాహనం నడపడం, డ్రైవింగ్ చేసే సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించడం వంటి చర్యలను నివారించాలని సూచించారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ తమతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని కోరారు.అనంతరం రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన అవగాహన వీడియోలను ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ప్రొజెక్టర్ ద్వారా ఆటో డ్రైవర్లకు చూపించారు.ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు ఘనంగా ఫేర్వెల్ సరస్వతి పూజలతో ప్రారంభమైన కార్యక్రమం

**కొలిమిగుండ్ల విలేఖరి పల్లె వెలుగు న్యూస్ రిపోర్టర్ మహేష్:-**





కొలిమిగుండ్ల మండలంలోని జడ్పీ హైస్కూల్‌లలో సరస్వతి పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కొలిమిగుండ్ల, ఎర్రగుడి పాఠశాలలో విద్యార్థులు,ఉపాధ్యాయులు కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యాదేవి సరస్వతికి ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యార్థులు తమ చదువుల్లో మంచి ఫలితాలు సాధించాలని ప్రార్థించారు. తదనంతరం పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఫేర్వెల్ డే పార్టీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కూడా తమ పాఠశాల జ్ఞాపకాలను,గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరినీ అలరించారు. ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులకు పరీక్షల్లో ధైర్యంగా రాసి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.ఈ,కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు 'జ్ఞాని అకాడమీ' క్రీడాకారులు ఎంపిక

**రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటిన కర్నూలు ఆర్చర్స్.. అకాడమీలో సంబరాలు**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**




ఏలూరు జిల్లా నూజివీడులోని శారతి ఇంజనీరింగ్ కళాశాల వేదికగా జరిగిన రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీల్లో కర్నూలుకు చెందిన జ్ఞాని ఆర్చరీ అకాడమీ క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ నెల 11 నుండి 13 వరకు నిర్వహించిన 'ఇంటర్ డిస్ట్రిక్ట్ స్టేట్ లెవెల్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్'లో అకాడమీకి చెందిన ఇద్దరు చిన్నారులు జాతీయ స్థాయికి ఎంపికై జిల్లా గర్వించేలా చేశారు. గురి తప్పని బాణాలు: ఎన్. నంది రెడ్డి గుణిత్ రెడ్డి: ఎడిఫై వరల్డ్ స్కూల్‌లో 4వ తరగతి చదువుతున్న ఈ చిన్నారి, అండర్-10 విభాగంలో అమోఘమైన ప్రదర్శన చేసి రాష్ట్ర స్థాయిలో టాప్ టెన్ లో నిలిచాడు. కె. అవంతిక: కర్నూలు పి.ఎం.శ్రీ కేంద్రీయ విద్యాలయంలో 7వ తరగతి చదువుతున్న అవంతిక, అండర్-13 రికర్వ్ విభాగంలో తన గురిని ప్రదర్శించి టాప్ టెన్ స్థానాన్ని కైవసం చేసుకుంది. జాతీయ స్థాయికి బాట: రాష్ట్ర స్థాయిలో టాప్ టెన్ లో నిలిచిన ఈ ఇద్దరు ఆర్చర్లు, త్వరలో జరగనున్న జాతీయ స్థాయి ఆర్చరీ ఛాంపియన్‌షిప్ పోటీలకు అర్హత సాధించారు. ముఖ్యంగా శుక్రవారం జరిగిన రికర్వ్ విభాగం పోటీల్లో జ్ఞాని అకాడమీ విద్యార్థులు చూపిన ఏకాగ్రత, నైపుణ్యం క్రీడాభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అభినందనల జల్లు: ఈ సందర్భంగా విజేతలను జ్ఞాని ఆర్చరీ అకాడమీ కోచ్‌లు మరియు ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించారు. జాతీయ స్థాయిలో కూడా వీరు పతకాలు సాధించి రాష్ట్రానికి, జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. ఈ విజయం పట్ల క్రీడాకారుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు 'స్టాప్ - వాష్ అండ్ గో' కార్యక్రమం




**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు కర్నూలు పోలీసులు వాహనాల డ్రైవర్లకు "స్టాప్ – వాష్ అండ్ గో" కార్యక్రమం నిర్వహిస్తున్నారు.వాహనాలకు సంబంధించిన పత్రాలు, డ్రైవర్‌ల లైసెన్సుల వంటి భద్రతా ప్రమాణాలను పరిశీలిస్తున్నారు.జిల్లా లో ఆదోని, పత్తికోండ, ఎమ్మిగనూరు, కర్నూలు సబ్ డివిజన్ లలోని నేషనల్ హైవేల లో లారీలు, ప్రవేట్ ట్రావెలింగ్ బస్సులు, ఆర్టీసి బస్సులు , కార్లు, మినీ వ్యాన్లు, లగేజీ బొలేరో వాహనాలను పోలీసులు ఆపి ఆ డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి పంపిస్తున్నారు.వాహనాలను అతి వేగంతో నడపకూడదని, రాంగ్ రూట్ లో వెళ్ళకూడదని, పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించుకోకూడదనిన పోలీసు అధికారులు ఆయా వాహనాల డ్రైవర్లకు తెలియజేస్తున్నారు.

# ఆదోనిలో ప్రసూన గ్యాస్ట్రో& పీడియాట్రిక్ కేర్ ప్రారంభం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి.**





**ఆదోని రూరల్ (పల్లె వెలుగు):**

ఆదోని పట్టణంలో ఎస్కేడీ కాలనీ జీరో రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన ప్రసూన గ్యాస్ట్రో పీడియాట్రిక్ కేర్ ఆసుపత్రిని శుక్రవారం ఎమ్మెల్యే పార్థసారథి ప్రారంభించారు. ఇక్కడ గ్యాస్ట్రో నిపుణులు డాక్టర్ ప్రసూన, శిశు వైద్య నిపుణులు డాక్టర్ హరిహరన్ యూ కె అనుభవం 24 గంటల పాటు అందుబాటులో ఉండి అత్యాధునిక చికిత్స అందిస్తారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని యాజమాన్యం కోరింది. గ్యాస్ట్రోఎంటరాలజిస్ట డా . సి. హెచ్.ప్రసూన మాట్లాడుతూ అన్నవాహిక, కడుపు, చిన్న ప్రేగు, పెద్దప్రేగు, పురీషనాళం, క్లోమం, పిత్తాశయం, పిత్త వాహికలు మరియు కాలేయంతో సహా జీర్ణవ్యవస్థను ప్రభావితం చేసే పూర్తి స్థాయి రుగ్మతలను నిర్ధారించడం మరియు చికిత్స చేయడంలో ప్రత్యేకత కలిగి ఉంది. పెడియాట్రిక్ డాక్టర్ పి.హరిహరన్ మాట్లాడుతూ పురిటి పిల్లలు మరియు చిన్నపిల్లలో బరువు తక్కువగా పుట్టిన పిల్లలకు, ఉమ్మనీరు మింగిన కేసులు, వాంతులు ,విరోచనాలు, నిమోనియా, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, పసిరికలు, చికెన్ గున్యా, మూర్ఛ వ్యాధి అన్ని రకాల విష జ్వరాలకు ప్రత్యేకంగా చూడబడుతుందని తెలిపారు.

# కోలుములపల్లి జడ్పీ హెచ్ హై స్కూల్ నందు సరస్వతి పూజ కార్యక్రమం





**బేతంచెర్ల పల్లె వెలుగు ప్రతినిధి (మార్చి 13):-**

బేతంచెర్ల మండలంలోని కొలుములపల్లి గ్రామంలో జెడ్ పి హెచ్ హైస్కూల్ నందు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో సరస్వతీ పూజ కార్యక్రమం జరిగింది.వీరు మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో పరీక్షలు రాసి అధిక శాతం మార్కులు సాధించి తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యా బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# జింక పిల్లను అటవీ అధికారులకు అప్పగించిన రైతు పార్థసారథి



**బేతంచెర్ల (మార్చి13)పల్లెవెలుగు:-**

బేతంచెర్ల మండల కేంద్రమైన గోర్లగుట్ట గ్రామంలో పార్థసారథి అనే రైతుకు తన పొలంలో జింక పిల్ల కనిపించడంతో ఇంటికి తీసుకువచ్చి అటవీ అధికారులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న బనగానపల్లె ఫారెస్ట్ రేంజ్ అధికారి మక్బుల్, బేతంచెర్ల ఫారెస్ట్ సెక్షన్ అధికారి విజయమ్మ కు పార్థసారథి వారికి జింక పిల్లను అప్పగించారు. ఫారెస్ట్ అధికారులు పశు వైద్యశాలలో చూపించి ఫారెస్ట్ లో వదిలిపెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ సురేష్ రైతులు పాల్గొన్నారు.

# పెద్ద హరివనం గ్రామం జిల్లా పరిషత్ పాఠశాలలో సరస్వతి పూజ కార్యక్రమం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కురుబ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప**

**ఆదోని రూరల్ (పల్లె వెలుగు):**

కర్నూలు జిల్లా ఆదోని మండలం పెద్ద హరివానం గ్రామంలో ఈరోజు సరస్వతీ పూజ కార్యక్రమానికి విద్యార్థులు ఉపాధ్యాయులు పిలుపుమేరకు ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప విద్యార్థి గురించి మాట్లాడుతూ అలాగే విద్య వ్యవస్థ గురించి మాట్లాడుతూ విద్యార్థులకు 10వ తరగతి పరీక్ష కి ప్రోత్సహిస్తూ అలాగే కూటమి ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా విద్యా సంస్థను స్థాయికి తీసుకెళ్లాలని సంకల్పంతో పనిచేస్తున్నారు. ఈరోజు విద్యార్థులకు ఏ కొరత లేకుండా అన్ని విధాలుగా ప్రభుత్వం



చూసుకుంటుంది విద్యార్థులకు స్కూల్ డ్రెస్ గాని బుక్స్ గాని మధ్యాహ్నం భోజనం గానీ విద్యార్థులకు విద్యా సంస్థకు ఎల్లప్పుడు తోడుండి ముందు నడిపిస్తున్నాడు విద్యార్థుల మీరు ఒకటే చేయాలో చదువు కోవాలి అంతే ఈరోజు పెద్ద హరివానంలో 6 తరగతి నుంచి 10 తరగతి వరకు 1100 పైన విద్యార్థులు చదువుతున్నారంటే పెద్ద హరివణనికి గర్వకరణం ఈరోజు ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల కల



పిల్లలు బాగా చదువుకోవాలని తపన పడుతున్నారు అలాగే శిక్షకులు కూడా తమ వృత్తికి న్యాయం చేస్తున్నారు అందుకే విద్యార్థులు మీరు బాగా చదివి ఫస్ట్ ర్యాంకులు పాత పైన విద్యార్థి సంఘానికి పోవాలని సూచించారు ముందు రోజుల్లో పెద్ద హరివారానికి ఇంటర్ కాలేజ్ తోపాటు డిగ్రీ కాలేజ్ తీసుకురావడానికి ప్రయత్నిస్తారని తెలిపినారు.

# కర్నూలు జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు







**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయని, మద్యం సేవించి వాహనాలు నడిపి ఇష్టానుసారంగా డ్రైవింగ్ చేస్తూ ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికే ఈ ప్రత్యేక తనిఖీలు చేపడుతున్నామని ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ శుక్రవారం తెలిపారు.రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను పోలీసులు ముమ్మరం చేశారన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లే ఎక్కువ శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించిన పోలీసులు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించి నిబంధనలు పాటించకుండా మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేస్తున్నారన్నారు. ÷ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల వివరాలు జనవరి నెలలో 806 కేసులు ఫిబ్రవరి నెలలో 573 కేసులు మార్చి (12వ తేదీ వరకు) 287 కేసులు మొత్తం రెండున్నర నెలల్లో నమోదైన కేసులు : 1,666 ÷ కర్నూలు ఎస్పీ జిల్లా ప్రజలకు పలు సూచనలు చేశారు.మద్యం సేవించి వాహనాలు నడపకండి ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించండి నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగించవద్దు సురక్షిత




ప్రయాణం అందరి బాధ్యత మద్యం సేవించి వాహనాలు నడపకుండా ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ సూచించారు.

# బైచిగేరి గ్రామంలో ఘనంగా "అన్నదాత సుఖీభవ" కార్యక్రమం







**ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆదోని నియోజవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే, కొంకా మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు.ఈరోజు బైచిగేరి గ్రామంలో నిర్వహించిన "అన్నదాత సుఖీభవ" కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వరంలో జరిగింది. ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడుతూ.రైతన్నల యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, ప్రభుత్వం రైతు పక్షపాతంగా తీసుకుంటున్న నిర్ణయాలను వివరించడం జరిగింది.రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోంది.దేశానికి అన్నం పెట్టే రైతు సంతోషంగా ఉంటేనే అందరం సంతోషంగా, సుభిక్షంగా ఉంటాం.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నేడు రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ సాగుకి అవసరమైన అన్ని అవకాశాలు కల్పిస్తున్నాం. ఎన్నికల్లో రైతులకు హామీ ఇచ్చిన విధంగా అన్నదాత సుఖీభవ నిధులను విడతలు వారిగా ఇస్తున్నాం. ఇప్పటికే రెండు విడతల్లో సుమారు రూ.6,309 కోట్లు జమా చేశాం.ఇప్పుడు మూడో విడత నిధులను పీఎం కిసాన్ నిధులతో కలిపి ప్రతీ రైతు అకౌంట్ లో రూ.6000 వేస్తున్నాం. అన్నదాత సుఖీభవ పథకం రైతు జీవితానికి నమ్మకంగా నిలిచింది. వారికి వ్యవసాయంలో పెట్టుబడికి సాయంగా నిలుస్తోంది. పీఎం కిసాన్ కింద ఏడాదికి రూ.6వేలు అందిస్తుంటే దేశంలో ఎక్కడా లేని విధంగా కూటమి ప్రభుత్వం రూ.14వేలు కలిపి మొత్తం ఏడాదికి రూ.20,000 ఇచ్చి రైతు పక్షపాతి ప్రభుత్వమని మరోసారి నిరూపించుకున్నాం. రాష్ట్ర ప్రభుత్వం రూ.14,000 ( అన్నదాత సుఖీభవ) కేంద్ర ప్రభుత్వం రూ.6,000 (పీఎం కిసాన్ పథకం కింద) సాయం మూడు విడతల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయబడుతుంది. పీఎం కిసాన్ కింద రూ.6,000 మూడు విడతల్లో జమ. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 46,85,838 మంది రైతులకు లబ్ధి. రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా దన్నుగా ఉండి సాగులో ముందుండి నడిపిస్తున్నాం. రైతులకు సరిపడ ఎరువులను సబ్సిడీ ధరలపై ఎలాంటి అవాంతరాలు లేకుండా ఇస్తున్నాం. కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరిపి ఎరువులు కొరత లేకుండా చేస్తున్నాం.రాయితీలపై వ్యవసాయ పరికరాలు ఇచ్చి సాగు రంగంలో సాంకేతిక జోడిస్తున్నాం.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రంగస్వామి నాయుడు, జిందగీ శంకర్, రంగన్న, మండల అధ్యక్షుడు శివప్ప, పట్టణ అధ్యక్షులు తిమ్మప్ప, విరుపాక్షి, ఎక్స్ కౌన్సిలర్ అంజి, గిడ్డయ్య, జెసి బంగారయ్య, బసన్న,గ్రామ నాయకులు ధన సింగ్, సదిష్, భగవాన్ సింగ్, హనుమాన్ సింగ్, వీర సింగ్, ఆంజనేయులు, చిన్న, రామన్న, గ్రామ నాయకులు ప్రజలు పాల్గొనడం జరిగింది.

# మద్యం మత్తులో స్టీరింగ్ పడితే జైలుకే.. ఆటో డ్రైవర్లకు పోలీసుల స్ట్రాంగ్ వార్నింగ్!





**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు.. సీఐ మన్సూర్ ఉద్దీన్ 'రోడ్డు భద్రత' క్లాస్**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

రోడ్లపై ఆటో డ్రైవర్ల ఇష్టారాజ్యం ఇక సాగదని, నిబంధనలు ఉల్లంఘిస్తే ఖాకీల కొరడా తప్పదని కర్నూలు ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఎస్డీపిఓ జె. బాబూ ప్రసాద్ పర్యవేక్షణలో శుక్రవారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఆటో డ్రైవర్లకు గట్టి కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రాణాలతో చెలగాటమొద్దు: ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మన్సూర్ ఉద్దీన్ ఆటో డ్రైవర్లను ఉద్దేశించి ఘాటుగా ప్రసంగించారు. "డబ్బు సంపాదన ముఖ్యం కాదు.. ప్రయాణికుల ప్రాణాలు ముఖ్యం. మద్యం సేవించి వాహనం నడిపితే లైసెన్స్ రద్దు చేయడమే కాకుండా క్రిమినల్ కేసులు పెడతాం" అని హెచ్చరించారు. అతివేగం, రాంగ్ రూట్ డ్రైవింగ్, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వంటి ప్రాణాంతక అలవాట్లను మానుకోవాలని స్పష్టం చేశారు. వీడియోలతో కళ్లు తెరిపించిన పోలీసులు: కేవలం మాటలతోనే కాకుండా, రోడ్డు ప్రమాదాలు ఎంత భయంకరంగా ఉంటాయో తెలిపే వీడియోలను స్టేషన్‌లో డ్రైవర్లకు ప్రదర్శించారు. రక్తసిక్తమైన ప్రమాద దృశ్యాలను చూసిన డ్రైవర్లు ఒక్కసారిగా నిశ్చేష్టులయ్యారు. అజాగ్రత్త వల్ల కుటుంబాలు ఎలా వీధిన పడతాయో పోలీసులు కళ్లకు కట్టినట్లు వివరించారు. నిబంధనలే రక్షా కవచం: ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని సీఐ సూచించారు. "రోడ్డుపై క్రమశిక్షణ లేకపోతే అది మీ ప్రాణానికే కాదు, ఎదుటివారి ప్రాణానికి కూడా ముప్పే" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పాల్గొని, నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. పోలీసుల హెచ్చరికలు ఇవే: నో డ్రింక్ అండ్ డ్రైవ్: మద్యం తాగి ఆటో నడిపితే కటకటాలే. నో మొబైల్: డ్రైవింగ్ చేస్తూ ఫోన్ వాడితే భారీ జరిమానా. పరిమితి: ఆటోలో ఓవర్ లోడింగ్ చేస్తే వాహనం సీజ్. నిబంధనలు: ట్రాఫిక్ సిగ్నల్స్ జంప్ చేస్తే లైసెన్స్ రద్దుకు సిఫార్సు.

# అన్నదాత సుఖీభవ కార్యక్రమానికి నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు గౌరు చరిత రెడ్డి జాయింట్ కలెక్టర్ కార్తీక్ ఐపీఎస్



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక



నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి మరియు నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్ ఐపీఎస్ గడివేముల లొ ఏర్ ఫంక్షన్ హాల్ నిర్వహించిన కార్యక్రమానికి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు దేశం సత్యనారాయణ రెడ్డి మండల టిడిపి కన్వీనర్ దిలీప్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేకు జాయింట్ కలెక్టర్కు అపూర్వ ఘన స్వాగతం పలికారు అనంతరం నిర్వహించిన సమావేశంలో సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ పాణ్యం నియోజకవర్గానికి మండలానికి బైపాస్ నిర్మాణం కోసం రైతులకు మన ఎమ్మెల్యే ప్రియతమ గౌరు చరిత రెడ్డి గారికి గడివేముల మండల రైతుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మా గ్రామానికి బైపాస్ నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్యే గారికి ప్రత్యేక గ్రామ ప్రజల తరఫున అభినందనలు తెలిపారు. అనంతరం మాజీ జెడ్పిటిసి సభ్యులు సీతారాం రెడ్డి మాట్లాడుతూ మా గ్రామానికి రైతులకు గ్రామ ప్రజలకు మండలానికి అభివృద్ధి బాటలో తీసుకునేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే గారికి మండలంలో విద్యార్థులకు గడివేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, కోటమద్ధి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తల్లికి వందనం అకౌంట్లో ఇంతవరకు జమ కాలేదు అని జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అనంతరం జాయింట్ కలెక్టర్ జిల్లా విద్యా ఉన్నత శాఖ అధికారులతో మాట్లాడి ఎక్కడ పొరపాటు జరిగిందో కచ్చితంగా జమ జమ ఐయే విధంగా చూస్తానని ఈ సమావేశంలో హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ మన గడివేముల మండలంలో సుమారు 6469 రైతుల ఖాతాలో అన్నదాత సుఖీభవ కింద 2.59 కోట్ల రూపాయలు, ప్రధానమంత్రి కిసాన్ యోజన కింద 1.22 కోట్ల రూపాయలు మొత్తము 3.81 రూపాయలను ఈరోజు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో రైతులను అకౌంట్లో జమ చేయడం జరిగినది, సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు రైతులను ప్రత్యేక రైతు పంట పండించిన ధాన్యాలను అన్నదాత సుఖీభవ ద్వారా ఎంతో మేలు చేరుతుందని ఎమ్మెల్యే చరిత రెడ్డి తెలపడం జరిగింది, గత ప్రభుత్వము హామీలు ఇచ్చి రైతులకు మోసం చేసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని ఈ సందర్భంగా ఆమె విమర్శించడం జరిగింది, గతంలో చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పొదుపుల పొదుపు లక్ష్మి సంఘాలకు రోజుకు ఒక రూపాయి చొప్పున పొదుపు చేసుకునే విధానం గురించి ప్రవేశపెట్టిన ముఖ్య నాయకుడు చంద్రబాబు నాయుడు గారిని ఆమె గుర్తు చేశారు. గడివేముల మండలానికి బైపాస్ నిర్మాణానికి పార్లమెంట్లో ప్రత్యేక బిల్లును ప్రవేశపెట్టిన ఘనత మన కూటమి అని ఆమె గుర్తు చేశారు, కేసికినాలకు ప్రతి రైతుకు పంటలు పండించే విధానానికి సకాలంలో నీరు అందించి వారికి అన్ని విధాల ఆదుకున్న ప్రభుత్వము మన కూటమి అని ఈ సందర్భంగా ఆమె రైతులకు తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వాసుదేవ గుప్తా తాసిల్దార్ వెంకటరమణ మండల టిడిపి కన్వీనర్ దిలీప్ కుమార్ రెడ్డి,సహకార సంఘం అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి పాణ్యం మార్కెట్ యార్డ్ చైర్మన్ రంగాజాల గీత,అగ్రికల్చర్ డైరెక్టర్ లక్ష్మీదేవి,సోషల్ మీడియా ప్రతినిధి సుభద్రమ్మ,పంట రామచంద్రారెడ్డి,ఈశ్వర్ రెడ్డి పొదుపు లక్ష్మి సంబంధించిన మహిళ సంఘం అధ్యక్షులు ఎల్లమ్మ, ప్రాజెక్టు మేనేజర్ జ్యోతి, సుదర్శన్ రెడ్డి,జయప్రకాష్ రెడ్డి కృష్ణ యాదవ్, అన్ని గ్రామాల మండల టిడిపి నాయకులు, వ్యవసాయ అధికారులు, కార్యకర్తలు అభిమానులు మహిళలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.

# ప్రతి వినియోగదారుడు బాధ్యతగా తన హక్కును వినియోగించుకోవాలి

**సురక్షిత ఉత్పత్తులు వినియోగదారుల నమ్మకం కరపత్రావిష్కరణ.**

**రెవిన్యూ అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్**

మహబూబాబాద్, మార్చి 13



ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నరసింహారావు ఆద్వర్యంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని వినియోగదారుల కొరకు న్యాయపరమైన, బాధ్యతయుతమైన సురక్షిత ఉత్పత్తులు వినియోగదారుల నమ్మకంకు సంబంధించిన కర పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భాధ్యతగా ప్రతి ఒక్క వినియోగదారుడు తన హక్కును వినియోగించుకుని సేవలను పొందాలన్నారు. వినియోగదారుల రక్షణ చట్టం-2019 వినియోగదారుల హక్కులు, వినియోగదారుల బాధ్యతలు, జిల్లా వినియోగదారుల ఫిర్యాదులు, పరిష్కారాలు మొదలగు అంశాలను విపులంగా వివరించారు. వినియోగదారుల చైతన్యము కొరకు సురక్షితమైన, నాణ్యమైన సరకులు, సేవలు పొందే హక్కు ప్రతి ఒక్క వినియోగదారునికి ఉంటుందని, అందులో ఏదైనా పొరపాట్లు, నష్టం జరిగితే వాటికి సరైన న్యాయం పొందేందుకు ఫిర్యాదు చేసే హక్కు ఉంటుందని, దానికి వినియోగదారుల చట్టం ఉందని, ఈ చట్టం ద్వారా వినియోగదారుల సమస్య పరిష్కారం చేసి నష్ట పరిహారం ఇప్పించేందుకు వినియోగదారుల ఫోరమ్ పని చేస్తుందన్నారు. ప్రతి వినియోగదారుడు ఈ చట్టాన్ని ఉపయోగించుకుని అవగాహన పెంచుకొని తమ హక్కులను సాధించుకోవాలన్నారు. ప్రతి ఒక్క వినియోగదారుడు బయట తను కొనుగోలు చేసే ప్రతి వస్తువు నాణ్యమైనదా అని ప్రశ్నించే విధానాన్ని కలిగి ఉండాలని, దీని ద్వారా ఏదైనా సమస్యకు పరిష్కారం పొందేందుకు ఈ చట్టం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వినియోగదారులు వ్యక్తిగతంగా మోసాలకు గురి కావద్దని, నాణ్యమైన సరుకులకు పబ్లిసిటీ అవసరం ఉండదని, వినియోగదారులు గ్రహించి ఖచ్చితంగా సరుకులను కొనుగోలు చేసినపుడు వాటికి సంబంధించిన బిల్లులను తీసుకోవాలని, ప్రతి వస్తువుపై ఎక్స్పైరీ తేదీని గమనించాలని, ప్రజలు ఇటువంటి విషయాలను అవగాహన కలిగి ఉండాలని, ఈ విషయమై అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. అనంతరం వినియోగదారుల హక్కుల చట్టం అవగాహన కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి రమేష్, డిసిఐసి ఇంచార్జి వి.సుధాకర్, ఛైర్మెన్ జాన్, జనరల్ సెక్రటరీ మైసా శ్రీనివాసులు, షేక్ జానీ, మహబుబాబాద్ వినియోగదారుల సంక్షేమ సంఘాలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ ఆతుకూరి మొల్ల మాంబ వారి జయంతి వేడుకలు

**బేతంచెర్ల భారతీయ జనతాపార్టీ**



పల్లెవెలుగు బేతంచెర్ల (మార్చి 13):--



భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్, బేతంచెర్ల మండలం కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు వి మనోహర్ చౌదరి ఆధ్వర్యంలో ఈరోజు ఆతుకూరి మొల్ల మరి జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాగమోహన్ రెడ్డి, మండల నాయకుడు ఉపేంద్ర, అనిల్ కుమార్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ 16వ శతాబ్దంలో తొలి మహిళా రచయిత్రిగా వీరు పేరుగాంచారు. సంస్కృత రామాయణాన్ని తెలుగులో అనువదించి ప్రపంచవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతల పొందిన తొలి మహిళా రచయిత్రిగా వీరు పేరుపొందారు. మహిళా సాధికారతకు నిదర్శనంగా నిలుస్తూ ఈ దేశ మహిళలకు వారి ఆదర్శంగా నిలిచారు. వీరిని ఆదర్శంగా తీసుకొని నేటి మహిళలు మహిళా సాధికారలతో దేశ అభివృద్ధిలో తమ వంతుగా చేయూతనివ్వలని ఈ సందర్భంగా సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రధాన కార్యదర్శి బచ్చు లక్ష్మీనారాయణ, సుధాకర్, శేషు, ఓబీసీ మోర్చా జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ రామాంజనేయులు, యువ మోర్చా వసంత్ కుమార్, నాయకులు సుబ్బారెడ్డి నాయకులు కార్యకర్తలు మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని పుష్పాంజలి ఘటించారు.

# నదులు కాలువల్లో గుర్రపు డెక్కల నివారణకు చర్యలు

**కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**





పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

కర్నూలు నగర పరిధిలోని నదులు, కాలువల్లో గుర్రపు డెక్కల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. శుక్రవారం నగష్వేర ఆలయం సమీపంలోని తుంగభద్ర నది పరిసరాలు, కేవీఆర్ కళాశాల సమీపంలోని కే.సీ కెనాల్ ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. తుంగభద్ర నది, హంద్రీ నది, కే.సీ కెనాల్ ప్రాంతాల్లో గుర్రపు డెక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అవసరమైన చోట్ల డ్రోన్ సాయంతో హైపో ద్రావణాన్ని పిచికారీ చేయనున్నట్లు చెప్పారు. నీటి ప్రవాహాన్ని అడ్డుకునే చెత్త చెదారంను తిప్పల ద్వారా తొలగిస్తూ శుభ్రత పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నగరంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా గుర్రపు డెక్కల నివారణ చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు, డిఈ శ్రీనివాసన్, సిబ్బంది వెంకటేశ్వర్లు, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# బూజునూరు గ్రామంలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న టిడిపి మండల కన్వీనర్ దిలీప్ కుమార్ రెడ్డి



గడివేముల మండలం బూజనూరు గ్రామంలో గ్రామంలో శుక్రవారం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన గడివేముల మండల టిడిపి కన్వీనర్ దిలీప్ కుమార్ రెడ్డి పంట మద్దిలేటి రెడ్డి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీకగా భుజం గ్రామంలో అందరూ కలిసిమెలిసి ఉంటూ శుక్రవారం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం ఎంతో సంతోషాన్నిచ్చిందని ఆయన తెలిపారు అందరూ ఇలాగే కలిసిమెలిసి ఉండాలని అల్లను ప్రార్థిస్తున్నాను తెలిపారు అనంతరం ముస్లిం సోదరులకు అందరికీ విందు తన చేతుల మీదుగా వడ్డించిన పంట దిలీప్ కుమార్ రెడ్డి పంట మద్దిలేటి రెడ్డి ముస్లిం సోదరులకు అందరికీ రంజాన్ శుభాకాంక్షలు అని తెలియజేశారు గ్రామ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి పంట హుస్సేన్ రెడ్డి పంట శివకుమార్ రెడ్డ బూజనూరు గ్రామ ధర్మకర్త పంట రామకృష్ణారెడ్డి పంట చంద్రహస్ రెడ్డి మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవేపై రోడ్డు ప్రమాదం: గుర్తుతెలియని వ్యక్తి మృతి

**మృతుని గుర్తింపు కోసం పోలీసుల గాలింపు.. చేతిపై 'శివ' అని పచ్చబొట్టు**





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కర్నూలు నగర సమీపంలోని నేషనల్ హైవే-44పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక గుర్తుతెలియని వ్యక్తి దుర్మరణం చెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. శుక్రవారం తెల్లవారుజామున సుమారు 1:00 నుండి 2:30 గంటల మధ్య సఫా కాలేజీకి ఎదురుగా ఉన్న ఫ్లైఓవర్ బ్రిడ్జిపై ఈ ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డు దాటుతున్న సదరు వ్యక్తిని ఏదో గుర్తుతెలియని వాహనం బలంగా ఢీకొనడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని ఆచూకీ కోసం వివరాలు: మృతుని వయస్సు సుమారు 25 నుండి 35 ఏళ్ల మధ్య ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. మధ్యస్థ శరీర నిర్మాణం కలిగి ఉన్న మృతుడు ప్రమాద సమయంలో డార్క్ కలర్ టీ-షర్ట్ మరియు బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. ముఖ్యమైన గుర్తులు: మృతుని కుడి చేతిపై త్రిశూలం గుర్తుతో కూడిన పచ్చబొట్టు ఉంది. అదే చేతిపై కన్నడ భాషలో "ಶಿವ' / రాష్ట్రఅజు" అని పచ్చబొట్టు పొడిపించుకుని ఉన్నాడు. పై లక్షణాలు కలిగిన వ్యక్తి గురించి ఎవరికైనా సమాచారం తెలిసినా లేదా బంధువుల వివరాలు తెలిసినా తక్షణమే కర్నూలు తాలూకా అర్బన్ పోలీస్ స్టేషన్ అధికారులను సంప్రదించాలని పోలీసులు కోరుతున్నారు. సమాచారం కోసం సంప్రదించాల్సిన నంబర్లు: తాలూకా పోలీస్ ఇన్స్పెక్టర్: 9121101063 తాలూకా సబ్ ఇన్స్పెక్టర్: 8919668119 జిల్లా పోలీస్ యంత్రాంగం, కర్నూలు.

# విజయవాడలో ఘనంగా సదస్సు

**చిన్న తరహా పరిశ్రమలే ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక: ఎంపీ కేశినేని చిన్ని**





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

నగరంలోని ఎస్.ఎస్. కన్వెన్షన్ హాల్ శుక్రవారం సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (మీవీజు) ప్రతినిధులతో సందడిగా మారింది. ఇక్కడ నిర్వహించిన ప్రతిష్ఠాత్మక మీవీజు సదస్సుకు ముఖ్య అతిథులుగా ఎన్టీఆర్ జిల్లా పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు హాజరయ్యారు. పరిశ్రమల బలోపేతానికి ప్రాధాన్యం: ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ.. దేశ ఆర్థిక పురోగతిలో మీవీజుల పాత్ర కీలకమని, పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందుతుందని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు మాట్లాడుతూ.. స్థానిక నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో చిన్న తరహా పరిశ్రమలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. విశ్వబ్రాహ్మణుల సంక్షేమమే లక్ష్యం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ.. కులవృత్తులపై ఆధారపడిన వారికి మీవీజు పథకాల ద్వారా చేయూతనిచ్చి, వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కార్పొరేషన్ కృషి చేస్తుందని తెలిపారు. పాల్గొన్న ప్రముఖులు: ఈ సదస్సులో బ్రహ్మశ్రీ డాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణ (వీణ), ఫోరం ఫర్ డెమోక్రసీ ఏపీ కన్వీనర్, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ టీడీపీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కుప్పిలి నాగబాబు, సుతారు రాఘవేంద్ర, పలువురు బీసీ నాయకులు మరియు పారిశ్రామిక రంగ నిపుణులు పాల్గొన్నారు. సదస్సులో భాగంగా మీవీజు రంగానికి ఉన్న అవకాశాలు, ప్రభుత్వ రాయితీలపై చర్చించారు.

# మహానంది క్షేత్రంలో బహిరంగ వేలాలు



**మహానంది, పల్లె వెలుగు**

మహానంది దేవస్థానంలో పలు అంశాలకు బహిరంగ వేలాలు నిర్వహించగా రూ. 64,15,600 లు ఆదాయం వచ్చిందని ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం పోచా విశ్రాంతి భవనంలో 14 అంశాలకు సీల్డు టెండర్ల ప్రక్రియ ద్వారా వేలాలు జరిగాయి అన్నారు. అభిషేక సామాగ్రి, కొబ్బరికాయలు, పూలు, విక్రయించుకొనుటకు మహానందికి చెందిన పి వెంకటరాజు రూ. 60,45,100 దక్కించుకున్నారన్నారు. షాపింగ్ కాంప్లెక్స్ నందు 16 షాపులకు కలిపి రూ. 1,24,500, వివిధ గ్రామాల్లోని ఆలయ భూముల కౌలుకు ఇచ్చుట ద్వారా 2,46,000 ఆదాయం వచ్చిందన్నారు. మరి కొన్ని అంశాలకు వేలాలు వాయిదా వేసినట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మహానంది ఎస్ ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిష్ట బందోబస్తు నిర్వహించారు. ఈ వేలాల కార్యక్రమంలో పర్యవేక్షణాధికారి జనార్ధన్ శెట్టి, ఏఈవో ఎర్రమల మధు, పర్యవేక్షకులు అంబటి శశిధరరెడ్డి, నీలకంఠేశ్వరరాజు సిబ్బంది పాల్గొన్నారు.

# కరిమద్దెల ఉన్నత పాఠశాల నందు శక్తి టీం బృందాలచే అవగాహన కార్యాక్రమం ఏర్పాటు





**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక.**

నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్నీ స్కూల్లలో మరియు కాలేజీలలో మహిళలపై నేరాలు , బాల్య వివాహాల నిరోధం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఈవ్ టీజింగ్ పై నియంత్రణ, సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు, ట్రాఫిక్ నిబంధనలు,రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించాలన్న జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఖూూ గారి ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ూూూ ఎం.జావళి ఖూూ గారి సూచనలతో నంద్యాల సబ్ డివిజన్ శక్తి టీం సిబ్బంది గడివేముల మండలం కరిమద్దెల గ్రామం నందు గల జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థినిలకు శక్తి యాప్ గురించి వాటి వలన కలిగే ప్రయోజనాల గురించి సవివరంగా తెలియజేయడంతో పాటు మీ తల్లిదండ్రులకు శక్తి యాప్ గురించి తెలియజేసి వారి సెల్ ఫోన్ లలో రిజిస్ట్రేషన్ చేసుకునేలా చూడాలన్నాను. అనంతరం ప్రస్తుతం సమాజంలో జరిగే సైబర్ క్రైమ్ నేరాల గురించి వివరించి ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి తక్షణ సహాయం పొందవచ్చునని అవగాహన కల్పించారు.బాల్య వివాహాలు, మహిళలు,చిన్నపిల్లలపై జరిగే నేరాలగురించి అవగాహన కల్పించి వాటికి సంబందించిన టోల్ ఫ్రీ నెంబర్ 1098 గురించి వివరించారు. ఆపద సమయంలో అమ్మాయిలు శక్తి యాప్ నంబర్ 7993485111 కు ఫోన్ చేసినచో తక్షణమే స్పందిస్తామని శక్తి టీం బృందాలి తెలిపారు. ×నంద్యాల జిల్లాలో గల వన్ స్టాప్ సెంటర్ యొక్క ప్రాముఖ్యతను తెలిపి శక్తి టీముల పనితీరును వివరించడంతో పాటు అత్యవసర సమయంలో ఉపయోగించవలసిన 112/100 గురించి తెలిపారు. మీరు బాధ్యతగల పౌరులుగా ఎదగాలని, విద్యతో పాటు మంచి నైతిక విలువలను అలవర్చుకోవాలన్నారు.బాలికలు అన్ని రంగాల్లో రాణించగల సామర్థ్యం కలవారని, ధైర్యంగా ముందుకు సాగాలన్నారు.ఏవైనా అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధ్యాపకులకు తెలిపారు.

# చలివేంద్రాలు దాహార్తిని తీరుస్తాయి

**రుద్రవరం. పల్లె వెలుగు :**

చలివేంద్రాలలో చల్లని నీరు దాహార్తిని తీరుస్తుందని పశుసంవర్ధక డిప్యూటీ డైరెక్టర్ రమణయ్య, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ అన్నారు. శుక్రవారం రుద్రవరంలోని ఆళ్లగడ్డ బస్టాండ్ సమీపంలో బైక్ మెకానిక్ శ్రీరామ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి సమీపించడంతో ఎండ బారి నుండి కాపాడుకోవడానికి చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. దాతలు కూడా ప్రజలు గుమి కూడే ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే రహదారుల లో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల బాటసారులకు వ్యవసాయ పనులు చేసుకునే కూలీలకు రైతులకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. దాతలు విరివిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బైక్ మెకానిక్ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ పాఠశాల లో ఏ. టి ఎల్ బూట్ క్యాంప్ -ప్రిన్సిపల్ నాగేశ్వరావు

**రుద్రవరం. పల్లె వెలుగు :**

రుద్రవరం ఆదర్శ పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్ ( ఏ టి ఎల్) ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు అనగా 11/03/26 నుండి 13/03/2026 వరకు (ఏ.టి.ఎల్)బూట్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు అధ్యక్షతన నిర్వహించారు.(ఈ బూట్ క్యాంప్కు ఇన్చార్జ్ టీచర్లుగా నజియా మున్నీసా బేగం, సైన్స్ ఫ్యాకల్టీ లలితా , సుప్రియ,వీర ప్రకాష్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ బూట్ క్యాంప్లో భాగంగా విద్యార్థులు సైన్స్ మరియు ఇన్నోవేషన్కు సంబంధించిన మొత్తం 27 ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా



మెంటర్ రాజు హాజరై విద్యార్థులకు మార్గనిర్దేశనం చేసి, వారి సందేహాలకు సమాధానాలు అందించారు. మూడు రోజులపాటు జరిగిన ఈ బూట్ క్యాంప్లో ఉపాధ్యాయ బృందం, సిబ్బంది మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ బూట్ క్యాంప్ ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం,




సృజనాత్మకత మరియు పరిశోధనా ఆసక్తి పెంపొందించడమే లక్ష్యమని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ఉపాధ్యాయ బృందం, సిబ్బంది మరియు మెంటర్కు ప్రిన్సిపాల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నెయ్యి తనిఖీల్లో పాటిస్తున్న జాగ్రత్తలేంటి

**మార్కెటింగ్ ఇఇని విచారించిన దినేష్**

నెయ్యి అక్రమాల్లో చోటు చేసుకున్న అంశాలపైన విచారణను ఏకసభ్య కమిషన్ రిటైర్డ్ ఐఎఎస్ దినేష్కుమార్ శుక్రవారమూ కొనసాగించారు. మార్కెటింగ్ విభాగంలోని రికార్డులను తీసుకొచ్చి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం మార్కెటింగ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఉమాశంకర్ను రెండు గంటలపాటు విచారించారు. ప్రస్తుతం తిరుమలకు వస్తున్న నెయ్యిని ఏ విధంగా తనిఖీ చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. గతంలోనూ (2019నుంచి) ప్రస్తుతం చేస్తున్న తనిఖీలు చేశారా? లేదా అని, అపుడు ఉన్న విధానం ఏంటి? ప్రస్తుతం ఉన్న విధానం ఏంటి? అని ప్రశ్నలు సంధించారు. అన్నింటికీ ఇఇ క్షుణ్ణంగా వివరించినట్లు సమాచారం. ఇఇతో పాటు మార్కెటింగ్ విభాగంలోని కొంతమంది సిబ్బందిని వివరాల అడిగి తెలుసుకున్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com